



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

బుధవారం, మే 28, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




## క్లాసులు ఎగ్గొడితే వీసాలు రద్దు చేస్తాం

::: విదేశీ విద్యార్థులకు ట్రంప్ వార్నింగ్!

## తెలంగాణకు ముగ్గురు జడ్జీలు

రాష్ట్ర హైకోర్టుకు జస్టిస్ అభిషేక్‌రెడ్డి, జస్టిస్ లలిత, జస్టిస్ సుమలత

ఏసీజే జస్టిస్ సుజోయ్‌పాల్ కలకత్తా హైకోర్టుకు బదిలీ

కేంద్రానికి సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు



జస్టిస్ అభిషేక్‌రెడ్డి



జస్టిస్ లలిత



జస్టిస్ సుమలత



## 'సింగరేణి జాగృతి'

జాగృతి సైన్యంతో కల్వకుంట్ల కవిత

కొత్త సంస్థను ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ కవిత

కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని ప్రకటన

కవిత నివాసంలో భేటీ, నూతన కమిటీ ఏర్పాటు

సింగరేణిలో 11 ఏరియాలకు సమన్వయకర్తల నియామకం

హైదరాబాద్: సింగరేణి కార్మికుల సంక్షేమంతోపాటు సంస్థను కాపాడటమే ధ్యేయంగా 'సింగరేణి జాగృతి'సంస్థను ఏర్పాటు చేస్తున్నట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రకటించారు. మంగళవారం తన నివాసంలో 'సింగరేణి జాగృతి'ఆవిర్భావ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సింగరేణి సంస్థ పరిధిలోని 11 ఏరియాల కార్మికులు పాల్గొన్నారు. సమావేశంలో కవిత మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమ సమయంలో ఏర్పాటైన 'తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం'(టీబీజీకేఎస్)తో సమన్వయం చేసుకుంటూ సింగరేణి జాగృతి పని చేస్తుందని తెలిపారు. సింగరేణి కార్మికుల విద్య, వైద్య ఇబ్బందుల పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతితో సింగరేణి సంస్థనే అంతం చేసే

(మిగతా 2వ పేజీలో)

# ఇసుక దోపిడీ సహించం: సీఎం రేవంత్

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు టోకెన్ ద్వారా ఉచితంగా సరఫరా చేయాలి

ఇళ్ల నిర్మాణంపై ప్రత్యేకంగా శ్రద్ధ పెట్టాలి.. కలెక్టర్లు మరింత ప్రో యాక్టివ్‌గా ఉండాలి

రుతుపవనాలు ముందే వచ్చాయి.. సాగు ఏర్పాట్లు పర్యవేక్షించండి

కలెక్టర్లు, ఇన్‌చార్జి మంత్రులు రేపు,ఎల్లుండి క్షేత్రస్థాయికి వెళ్లాలి

రాష్ట్ర అవతరణ వేడుకలు ఘనంగా నిర్వహించాలి.. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష



హైదరాబాద్: 'ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలులో జిల్లా కలెక్టర్లు కీలక పాత్ర పోషించాలి. మరింత ప్రో యాక్టివ్‌గా (చురుగ్గా) ఉండాలి. ఇందిరమ్మ ఇళ్ల పేరిట ఇసుక దోపిడీ జరగకుండా చూడాలి. లబ్ధిదారులకు టోకెన్ జారీ చేసి ఉచితంగా సరఫరా చేయాలి. ఇళ్ల నిర్మాణంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. చేసిన మంచి పనిని చెప్పుకోకపోవడం వల్లే చిన్న సంఘటనలు కూడా విస్తృత ప్రచారంలోకి వస్తున్నాయి. అనారోగ్యంతో రైతు చనిపోతే ధాన్యం కొనుగోలులో జాప్యం వల్లనే అని దుష్ప్రచారం జరుగుతోంది. కలెక్టర్లు ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోలు వివరాలను వెల్లడించాలి. వైఫల్యాలు ఉంటే సరిదిద్దుకోవాలి. కొన్ని రాజకీయ ప్రేరేపిత సంఘటనలూ జరుగుతున్నాయి. తప్పుడు ప్రచారం చేస్తే వివరణ ఇవ్వండి. చిన్న చిన్న సమస్యలు ఉంటే తక్షణమే పరిష్కరించండి..' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. మంగళవారం సీఎంవో నుంచి ధాన్యం కొనుగోళ్లు, ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, వ్యవసాయ శాఖ తదితర అంశాలపై.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,

(మిగతా 2వ పేజీలో)



## ధాన్యం రవాణాకు వాహనాలు అందుబాటులో ఉంచాలి

పౌర సరఫరాల శాఖమంత్రి ఉత్తమ్

కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రులు పొంగులేటి, తుమ్మల సూచనలు

హైదరాబాద్: ధాన్యం రవాణా కోసం సమస్యలు తలెత్తకుండా రవాణా, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో పని చేసి అవసరమైన వాహనాలు అందుబాటులో ఉంచాలని పౌరసరఫరాల శాఖమంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆదేశించారు. రైస్ మిల్లర్లు సహకరించని పక్షంలో ఇంటర్మీడియట్ గోదాములకు తరలించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్లు, అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఉత్తమ్ మాట్లాడారు. రైతులకు ధాన్యం చెల్లింపులు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేసిన 48 గంటల్లోగా పూర్తి చేస్తున్నామన్నారు. ధాన్యం కొనుగోలు అంశంపై ఎలాంటి వ్యతిరేక వార్తలొచ్చాయి విచారించి చర్యలు తీసుకోవాలని, తప్పుడు వార్తలొస్తే వెంటనే ఖండించాలని మంత్రి ఆదేశించారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ పైలట్ ప్రాజెక్టు కింద మండలంలో ఎంపిక చేసిన గ్రామాల్లో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్లలో

(మిగతా 2వ పేజీలో)

## తెలంగాణలో భారీ వర్షాలు.. హెచ్చరికలు జారీ

తెలంగాణలో రానున్న రోజుల్లో భారీ వర్షాలు పడతాయని హైదరాబాద్ వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా వచ్చే రెండు రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఇవాళ ఆదిలాబాద్, నిజామాబాద్, సిరిసిల్ల, జగిత్యాల, మెదక్, సంగారెడ్డి, ములుగు, భద్రాద్రి జిల్లాల్లో వర్షం పడే ఛాన్స్ ఉందని.. ఆయా జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. కాగా, రాష్ట్రంలో గత మూడు రోజులుగా పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయి. వానల కారణంగా పంటలు తడిసి దెబ్బ తినడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరికొన్ని జిల్లాల్లో మంచు ముసురు కరుస్తూ వాతావరణం చల్లగా ఉంది.






## జూన్ 2న యువ వికాసం మంజూరు పత్రాలు

వచ్చేనెల 10 నుంచి 15 వరకు అర్హులకు శిక్షణ కార్యక్రమాలు

ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క వెల్లడి

హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రాజీవ్ యువ వికాసం పథకం కింద అర్హత సాధించిన లబ్ధిదారులకు రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జూన్ రెండో తేదీన మంజూరు పత్రాలను అందిస్తామని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క వెల్లడించారు. ఈ మంజూరు పత్రాల పంపిణీకి క్షేత్రస్థాయిలో అధికారులు పక్కాగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. యువ వికాసం పథకం అమలు పురోగతిపై మంగళవారం సచివాలయంలో సంక్షేమ శాఖల ఉన్నతాధికారులతో ఆయన ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు భట్టి పలుసూచనలు చేశారు. వచ్చేనెల 2వ తేదీ నుంచి 9 వరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో రాజీవ్ యువ వికాసం పథకానికి ఎంపికైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందించాలన్నారు. జూన్ 10 నుంచి 15 వరకు

(మిగతా 2వ పేజీలో)

## 5న విచారణకు కేసీఆర్

జస్టిస్ ఘోష్ కమిషన్ ఎదుట హాజరుకానున్న మాజీ సీఎం



హైదరాబాద్: మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కె.చంద్రశేఖర్‌రావు జూన్ 5న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఎదుట హాజరుకానున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవకతవకలు జరిగాయని అనుమా నిస్తున్న ప్రభుత్వం, వాటిపై విచారణకు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను నియమించిన విషయం విదితమే. కాగా ఇప్పటికే పలువురు అధికారులను, కాంట్రాక్టు సంస్థలను కమిషన్ విచారించింది. తాజాగా ఈ నెల 20న కేసీఆర్‌తో పాటు మాజీ మంత్రి హరీశ్‌రావు, బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్‌కు నోటీసులు జారీ చేసింది. జూన్ 5న కేసీఆర్, 6న ఈటల, 9న హరీశ్‌రావు తమ ముందు హాజరు కావాలని సూచించింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై దుష్ప్రచారం చేస్తూ గత ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పూరితంగా కమిషన్‌ను ఏర్పాటు చేసిందని బీఆర్ఎస్ ఆరోపిస్తూ వస్తోంది. తాజాగా గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సరైనదేననే వాదన స్వయంగా వినిపించాలని కేసీఆర్ భావిస్తున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఉమ్మడి రాష్ట్రంలో సాగు నీటి ప్రాజెక్టులు మొదలుకుని కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం వరకు ప్రభుత్వాలు చేసిన ప్రయత్నాలు, పనులు, వెచ్చించిన నిధులు, సమకూరిన ప్రయోజనం తదితర అంశాలన్నింటినీ కమిషన్ ముందు పెట్టేందుకు కేసీఆర్ సన్నద్ధమవుతున్నట్లు తెలిసింది. ఈ మేరకు ఒక వివరణాత్మక నివేదికను కూడా కేసీఆర్ సిద్ధం చేసుకున్నట్లు సమాచారం. ఉమ్మడి రాష్ట్రంలో అనుమతులు లేకుండానే ప్రాణహిత– చేవెళ్ల ప్రాజెక్టు పనులు ప్రారంభించడం, మహారాష్ట్రతో ఒప్పందం లేకుండా ప్రాజెక్టును ప్రకటించడం, కాంట్రాక్టు సంస్థలకు మొబిలైజేషన్ అడ్వాన్సులు ఇచ్చిన వైనాన్ని కూడా కమిషన్ ముందు పెట్టాలని కేసీఆర్ భావిస్తున్నట్లు తెలిసింది. కాళేశ్వరం ప్రాజెక్టులో రూ.లక్ష కోట్ల అవినీతి అంటూ ఆరోపణలు చేసిన వారికి.. ఆధారాలు ఇవ్వాల్సిందిగా కోరుతూ కమిషన్ ఎందుకు నోటీసులు ఇవ్వడం లేదనే అంశాన్ని కూడా కేసీఆర్ లేవనెత్తే అవకాశముందని తెలుస్తోంది. మేడిగడ్డ బరాజ్ కేవలం

(మిగతా 2వ పేజీలో)

# క్లాసులు ఎగ్గొడితే వీసాలు రద్దు చేస్తాం : విదేశీ విద్యార్థులకు ట్రంప్ వార్నింగ్!



వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విదేశీ విద్యార్థులకు వార్నింగ్ ఇచ్చారు. అమెరికాలో చదువుకుంటున్న విదేశీ విద్యార్థులకు తప్పని సరిగా వారు చదువుతున్న కాలేజీలు,యూనివర్సిటీ క్లాసులకు హాజరవ్వాలని,లేదంటే వీసా రద్దు చేస్తామని హెచ్చరించారు. అంతేకాదు, క్లాసులు హాజరు కాకపోతే ప్రస్తుతం వినియోగంలో ఉన్న వీసాలను రద్దు చేయడమే కాకుండా, భవిష్యత్తులో ఎలాంటి అమెరికా వీసాలకైనా అర్హతను కోల్పోతారని స్పష్టం చేశారు. ట్రంప్ సర్కార్ విదేశీ విద్యార్థులపై తీసుకున్న తాజా నిర్ణయానికి అనుగుణంగా భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం మంగళవారం ఓ ప్రకటన విడుదల చేసింది. 'డ్రాపౌట్ అయినా, క్లాస్‌లకు గైర్హాజరైనా, విద్యాసంస్థకు చెప్పకుండా స్టడీ ప్రోగ్రామ్ నుంచి వెళ్లిపోయినా.. మీ విద్యార్థి వీసా రద్దవుతుంది. భవిష్యత్తులో ఎలాంటి అమెరికా వీసాలకైనా మీరు అర్హతను కోల్పోతారు. సమస్యల బారిన పడకుండా ఉండేందుకు ఈ నిబంధనలను కచ్చితంగా పాటించండి. మీ విద్యార్థి వీసాను కొనసాగించుకోండి' అని యూఎస్ ఎంబసీ ఆ ప్రకటనలో వెల్లడించింది.

**విదేశీ విద్యార్థులపై కఠిన ఆంక్షలు**

అమెరికాలో చదువుతున్న విద్యార్థి విద్యార్థులపై ట్రంప్ సర్కార్ కఠిన ఆంక్షలు విధిస్తోంది. పాలస్తీనాకు మద్దతుగా ఆందోళన నుంచి ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడిన విద్యార్థులకు ఎలాంటి ముందస్తు హెచ్చరికలు జారీ చేయకుండానే వారి వీసాల్ని రద్దు చేస్తోంది.

**ఆప్షనల్ ప్రాక్టికల్ ట్రైనింగ్ ప్రోగ్రామ్‌కు గుడ్‌బై**

అమెరికాలో యూనివర్సిటీలు, అంతర్జాతీయ విద్యార్థుల సమాచారాన్ని ట్రాక్ చేస్తున్న డిపార్ట్‌మెంట్ ఆఫ్ హెూమ్‌ల్యాండ్ సెక్యూరిటీ నిర్వహించే వెబ్ ఆధారిత ప్లాట్‌ఫామ్ ఎస్ఈవీఐఎస్ (స్టూడెంట్ అండ్ ఎక్ఛేంజ్ విజిటర్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్) నుండి విద్యార్థుల రికార్డులను తొలగిస్తుంది. దీంతో పాటు గ్రాడ్యుయేషన్ తర్వాత అమెరికాలో పనిచేసే విద్యార్థులకు కీలకమైన ఆప్షనల్ ప్రాక్టికల్ ట్రైనింగ్‌ను తొలగించాలనే ట్రంప్ ప్రభుత్వ నిర్ణయంతో భారత్‌తో పాటు ప్రపంచంలోని పలు దేశాల విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఓపీటీ కార్యక్రమానికి ముగింపు పలికేందుకు అమెరికా చట్టసభ సభ్యులు ఇప్పటికే ఫెయిర్‌నెస్ ఫర్ హై స్కిల్డ్ అమెరికన్స్ యాక్ట్ ఆఫ్ 2025 పేరుతో బిల్లును ప్రవేశపెట్టారు. అంతేకాకుండా, అమెరికా పౌరసత్వం, ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ చీఫ్‌గా డైరెక్టర్‌గా ఉన్న జోసెఫ్ ఎడ్లో ఇటీవల ఓ కీలక ప్రకటన చేశారు. విదేశీ విద్యార్థులు వారి పోస్ట్ గ్రాడ్యుయేషన్ ప్రోగ్రామ్‌లు ముగిసిన తర్వాత అందుబాటులో ఉన్న ఓపీటీ, స్టెమ్ ఓపీటీ ప్రోగ్రామ్‌లను రద్దు చేస్తామన్నారు. ఇలా వరుస నిర్ణయాలతో అగ్రరాజ్యం అమెరికా తీసుకుంటున్న వరుస నిర్ణయాలతో విదేశీ విద్యార్థుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. ట్రంప్ తీసుకుంటున్న మతిలేని చర్యలకు తామెప్పుడు బలవుతామోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# ఇసుక దోపిడీ సహించం: సీఎం రేవంత్

మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీఎస్ కె.రామకృష్ణారావులతో కలిసి ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆయా అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు.

**పరిహారం ప్రతిపాదనలు పంపండి**

'పౌరసరఫరాల శాఖ గతసారి కంటే దాదాపు 22 లక్షల మెట్రిక్ టన్నులు (ఎల్ఎంటీ) అధికంగా ధాన్యాన్ని, అదీ తక్కువ సమయంలోనే కొనుగోలు చేయడం అభినందనీయం. 10.50 లక్షల మంది రైతుల దగ్గర్నుంచి 64 ఎల్ఎంటీలకు పైగా ధాన్యం కొనుగోలు చేశాం. గతంలో ఎన్నడూ లేని విధంగా కొనుగోలు చేయడమే కాకుండా రైతులకు 48 గంటల్లో చెల్లింపులు పూర్తి చేశాం. ఇప్పటివరకు రూ.12,184 కోట్లు చెల్లించాం. 90 శాతానికి పైగా రైతులు ధాన్యాన్ని విక్రయించి సంతోషంగా ఉన్నప్పటికీ, రాష్ట్రానికి రుతుపవనాలు ముందే రావడంతో కల్లాల వద్ద ధాన్యం తడిసిపోయి కొంతమంది రైతులు ఇబ్బందుల్లో ఉన్నట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చింది. అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు ఎకరానికి 10 వేల పరిహారం అందించేందుకు ప్రతిపాదనలు పంపాలి.

**రైస్ మిల్లులను నిరంతరం పర్యవేక్షించాలి**

ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం మెరుగ్గా పనిచేస్తున్నప్పటికీ అసత్య ప్రచారాలు బలంగా జరుగుతున్నాయి. వీటిని తిప్పికొట్టాలి. జిల్లాల్లో వచ్చే ప్రభుత్వ వ్యతిరేక వార్తలకు సంబంధించిన వాస్తవాలను ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్లపై ఉంది. గత 3 సంవత్సరాల ధాన్యం కొనుగోలు వివరాలను కలెక్టర్లు వెల్లడించాలి. రైస్ మిల్లులను నిరంతరం పర్యవేక్షించాలి. రైతులకు అన్యాయం చేయాలని మిల్లర్లు చూస్తే వెంటనే చర్యలు తీసుకోవాలి..' అని ముఖ్యమంత్రి ఆదేశించారు.

**జూన్ 1 నాటికి నివేదిక ఇవ్వాలి**

'వర్షాలు ముందే వచ్చినందున వ్యవసాయ శాఖ ప్రణాళికలలో మార్పులు చేసుకోవాలి. రైతులకు అవసరమైన విత్తనాలు, యూరియా అందుబాటులో ఉంచాలి. విత్తనాల, ఎరువులు అక్రమ నిల్వలు ఉంటే కఠిన చర్యలు తీసుకోవాలి. నకిలీ విత్తనాలు అమ్మే వారిపై పీడీ యాక్ట్ నమోదు చేయాలి. జిల్లా కలెక్టర్లు, ఇన్‌చార్జి మంత్రులు ఈ నెల 29, 30 తేదీలలో క్షేత్రస్థాయిలో వానాకాలం సాగు ఏర్పాట్లు పర్యవేక్షించాలి. నకిలీ విత్తనాలు, ధాన్యం కొనుగోలు, ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతిపై నివేదిక తయారు చేసి జూన్ 1 నాటికి సమర్పించాలి. జూన్ 2న రాష్ట్ర అవతరణ వేడుకలు జిల్లాల్లో ఘనంగా నిర్వహించాలి..' అని రేవంత్ ఆదేశించారు

**పేదలకు చుట్టంలా భూ భారతి చట్టం**

'గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి వ్యవస్థ ప్రజలను భూతంలా పీడిస్తే, భూ భారతి చట్టం పేదలకు చుట్టంలా పని చేస్తుంది. భూ భారతి చట్టం కోసం తొలుత 4 మండలాలనే పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసుకున్నాం. తర్వాత ప్రతి జిల్లాలో ఒక మండలాన్ని పైలట్‌గా ఎంపిక



చేసుకుని రెవెన్యూ సదస్సులు నిర్వహించాం. ఈ సందర్భంగా ప్రజల నుంచి వచ్చిన భూ సమస్యల దరఖాస్తులను పరిష్కరించాలి. పైలట్ మండలాల్లో వచ్చిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని మిగిలిన ప్రాంతాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలి. జూన్ 3 నుంచి జూన్ 20 వరకు భూ భారతి సదస్సులు అన్ని మండలాల్లో నిర్వహించాలి. ఈ సదస్సుల్లో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించడంతో పాటు భూ భారతి చట్టంపై అవగాహన కల్పించాలి..' అని ముఖ్యమంత్రి సూచించారు.

**ధరల నియంత్రణ కమిటీలు నియమించండి**

'ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలుతో ప్రభుత్వ పనితీరు ఏంటో తెలుస్తుంది. కలెక్టర్లు ఈ కీలకమైన పథకం అమలు పర్యవేక్షించాలి. మండల స్థాయిలో ధరల నియంత్రణ కమిటీలను నియమించాలి. మేస్త్రీ చార్జీలు, నిర్మాణ పరికరాల ధరలపై నియంత్రణ ఉండాలి. అడ్డగోలు ధరలతో పేదలను మోసం చేయకుండా జాగ్రత్త వహించాలి. మహిళా సంఘాలు, రాజీవ్ యువ వికాసం ద్వారా ఇటుక, సెంట్రింగ్ యూనిట్ల తయారీ కేంద్రాలు ఏర్పాటు చేయాలి. తక్కువ ధరతో నాణ్యమైన ఇళ్లు నిర్మించేందుకు సాంకేతికంగా అనేక కొత్త పద్ధతులు వచ్చాయి. వీటిని లబ్ధిదారులకు తెలియజేయాలి. మండల కేంద్రాల్లో నిర్మించిన మోడల్ ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారులు పరిశీలించేలా కార్యక్రమాలు రూపొందించాలి..' అని రేవంత్ చెప్పారు.

**సీజనల్ వ్యాధులతో జాగ్రత్త**

'ఈసారి 15 రోజుల ముందే రుతుపవనాలు వచ్చాయి. ముందుగా వచ్చే వర్షాల కారణంగా సీజనల్ వ్యాధులు, జ్వరాలు ప్రబలే ప్రమాదముంది. వైద్యారోగ్య శాఖ అప్రమత్తంగా ఉండాలి. ప్రధానంగా ఏజెన్సీ ఏరియాలు, అటవీ ప్రాంతాలున్న జిల్లాల కలెక్టర్లు ప్రజారోగ్యంపై దృష్టి సారించాలి. పొరుగు రాష్ట్రాల్లో కోవిడ్ కేసులు కూడా నమోదవుతున్నాయి. అన్ని జిల్లాల్లోనూ సీజన్‌కు అనుగుణంగా తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి..' అని సీఎం ఆదేశించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ప్రస్తుతం కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని చెప్పారు. ముందస్తు సాగు జరిగేలా రైతులను ప్రోత్సహించాలని సూచించారు.

# ఇక నుంచి భారత్ వస్తువులే కొందాం.. మేకిన్ ఇండియాను సాధిద్దాం: ప్రధాని మోదీ

**హెూలీ, దీపావళి, గణేష్ చతుర్థి..**

**ఏ పండుగ అయినా మేడిన్ ఇండియా వస్తువులనే కొందాం**

**ప్రొడక్టులు కొనేటప్పుడు చెక్ చేయండి**

**వస్తువులు కొనేటప్పుడు చైనా డంప్ ను తనిఖీ చేయండి**

**దేశ ప్రజలకు ప్రధాని మోదీ పిలుపు**

**ఆపరేషన్ సిందూర్ అనేది 140 కోట్ల భారత ప్రజల బాధ్యత**



గాంధీనగర్: మనం మేకిన్ ఇండియాను సాధించాలంటే మన దగ్గర తయారు చేసిన వస్తువులనే కొందామంటూ ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. విదేశీ మార్కెట్‌ను విపరీతంగా పంచేస్తున్న మనం.. ఇక నుంచి మన మార్కెట్‌కే పెద్ద పీఠ వేయాలయన్నారు. ఈ రోజు(?మంగళవారం) గుజరాత్ లో పర్యటించిన ప్రధాని నరేంద్ర మోదీ.. చైనా తయారు చేసే విదేశీ తరహా వస్తువుల్ని కొనాల్సిన అవసరం లేదనే సంకేతాలిచ్చారు. ఇక నుంచి ఏ వస్తువైనా మేడిన్ ఇండియాది అయితేనే కొందామని దేశ ప్రజలకు విజ?ప్తి చేశారు. హెూలీ, దీపావళి, గణేష్ చతుర్థి.. ఏ పండుగ అయినా మేడిన్ వస్తువులనే కొందామంటూ ప్రధాని మోదీ పిలుపు నిచ్చారు. ' దేశ ప్రజలకు ఇదే నా విన్నపం. ప్రొడక్టులు కొనేటప్పుడు జాగ్రత్త వహించండి. ఒకటికి రెండుసార్లు చెక్ చేసి కొనండి. మన ఇండియా వస్తువులనే ఇక నుంచి ఎక్కువగా వాడదాం. అవసరం అయితే తప్పితే దిగుమతులుపై పెద్దగా ఆధాపడవద్దు. చైనా ప్రొడక్టులు అస్సలే కొనొద్దు. వస్తువులు కొనేటప్పుడు చైనా డంప్ ను తనిఖీ చేయండి. ఆపరేషన్ సిందూర్ అనేది 140 కోట్ల భారతీయుల బాధ్యత' అని మోదీ స్పష్టం చేశారు.

**మనం విదేశీ మార్కెట్‌ను పెంచుతున్నాం.. గ్రహించండి**

భారత మార్కెట్లను విదేశీ దిగుమతులు ఏ రకంగా ముంచెత్తుతున్న ఉదాహరణలను ఉటంకిస్తూ, దురదృష్టవశాత్తు, గణేష్ విగ్రహాలు కూడా విదేశాల నుండే వస్తున్నాయి, చిన్న కళ్ల గణేష్ విగ్రహాలు కూడా కళ్ళు సరిగ్గా తెరవవు. హెూలీ రంగులు కూడా విదేశీ తయారీవే. అవి తక్కువ ధరకే రావడంతో మనం వాటిని కొనేస్తున్నాం.. వారి మార్కెట్ ను ఇక్కడ పెంచుతున్నాం. ఇక్కడ మన కళాకారుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. ఇక నుంచి వాటికి దూరంగా ఉండండి. మేడిన్ ఇండియా ఉత్పత్తులకు అధిక ప్రాధాన్యత ఇవ్వండి' అని పేర్కొన్నారు.


**ఇది మీకు టాస్క్..**

తాను దేశ ప్రజలకు ఒక టాస్క్ ఇస్తున్నానని ఈ సందర్భంగా మోదీ పేర్కొన్నారు. ' ఇక నుంచి ప్రతీ భారతీయుడు చేయాల్సిన టాస్క్ ఒకటి ఉంది. మన రోజువారీ జీవితంలో విదేశీ వస్తువుల్ని ఎన్ని వాడుతున్నాం అనేది లిస్ట్ రాసుకోండి. ఒక భారతీయుడిగా మీకు ఇస్తున్న టాస్క్ ఇది. 24 గంటల్లో విదేశీ వస్తువుల్ని ఎన్ని కొన్నాం అనేది ఒక లిస్ట్ తయారు చేసుకోండి. అయితే ఇక్కడ ఏది విదేశీ వస్తువు అనేది మీరు గ్రహించలేరు. మీరు కొనే హెయిర్ పిన్, దువ్వెన కూడా విదేశీ వస్తువే అనేది గ్రహించండి.

ఇంతలా విదేశీ వస్తువులు కొనడానికి మొగ్గుచూపుతున్నాం. మేడిన్ ఇండియా ప్రొడక్టులకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన సమయం ఆసన్నమైంది. భారత్ ను మీరు రక్షించాలనుకుంటే ఇక నుంచి మన వస్తువుల్నే ఎక్కువగా కొందాం. మేకిన్ ఇండియాలో భాగంగా ప్రతీ పౌరుడు ఇది చేయాలి. భారత్ మరింత ఎదగాలంటే ఇది తప్పనిసరి. పాకిస్తాన్ కుట్రకు బదులిచ్చిన ఆపరేషన్ సిందూర్ అనేది మన బలగాల బాధ్యతే కాదు. 140 కోట్ల దేశ ప్రజల బాధ్యత అనేది గుర్తుంచుకోండి' అని మోదీ పేర్కొన్నారు.



జస్టిస్ అభిషేక్‌రెడ్డి



జస్టిస్ లలిత



జస్టిస్ సుమలత

# తెలంగాణకు ముగ్గురు జడ్జీలు

హైదరాబాద్: దేశవ్యాప్తంగా పలు హైకోర్టుల్లోని 21 మంది న్యాయమూర్తులను సుప్రీంకోర్టు కొలీజియం బదిలీ చేసింది. సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ఐదుగురు న్యాయమూర్తులతో కూడిన కొలీజియం ఈ మేరకు కేంద్రానికి సిఫార్సు చేసింది. బదిలీలకు సిఫార్సు చేసిన వారిలో జస్టిస్ అభిషేక్‌రెడ్డి, జస్టిస్ కన్నెగంటి లలిత, జస్టిస్ చిల్లకూర్ సుమలత కూడా ఉన్నారు. జస్టిస్ అభిషేక్‌రెడ్డి, జస్టిస్ సుమలత మాతృ హైకోర్టు (పేరెంటల్ హైకోర్టు) తెలంగాణ కాగా, జస్టిస్ కన్నెగంటి లలిత తొలుత ఏపీ హైకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. అనంతరం ఆమె కూడా తెలంగాణకు బదిలీ అయ్యారు. ఇక్కడ విధులు నిర్వహిస్తుండగానే పట్నాకు జస్టిస్ అభిషేక్‌రెడ్డి, కర్ణాటకకు జస్టిస్ లలిత, జస్టిస్ చిల్లకూర్ సుమలత బదిలీపై వెళ్లారు. ఇప్పుడు ఈ ముగ్గురు తెలంగాణ హైకోర్టుకు బదిలీ కానున్నారు. కాగా, తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి (ఏసీజే)గా విధులు నిర్వర్తిస్తున్న జస్టిస్ సుజోయ్‌పాల్‌ను కలకత్తా హైకోర్టుకు బదిలీ చేయాలని కొలీజియం సిఫార్సు చేసింది. ప్రస్తుతం హైకోర్టులో ఏసీజేతో కలిపి 29 మంది న్యాయమూర్తులున్నారు. ఒకరు బదిలీపై వెళ్లడం, ముగ్గురు న్యాయమూర్తుల రాకతో ఈ సంఖ్య 31కి చేరనుంది. ఇంకా 11 పోస్టులు ఖాళీ ఉండనున్నాయి. అలాగే, మద్రాస్ హైకోర్టు జడ్జిగా ఉన్న జస్టిస్ బట్టు దేవానంద్‌ను ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు బదిలీ చేయాలని కొలీజియం సిఫార్సు చేసింది. ఇదిలా ఉండగా, త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్‌ను తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బదిలీ చేయాలని కొలీజియం సిఫార్సు చేసినట్లు సమాచారం.

# 'సింగరేణి జాగృతి'

కుట్రలు చేస్తోందని, వీటిని అడ్డుకుంటామని ప్రకటించారు. 11 ఏరియాలకు సింగరేణి జాగృతి కో ఆర్డినేటర్లను కవిత నియమించారు. సింగరేణి జాగృతికి అనుబంధంగా మహిళల విభాగం కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. కిరణ్ ఓరం (బెల్లంపల్లి), కుర్మ వికాస్ (శ్రీరాంపూర్), ఎస్.భువన్ (మందమర్రి), బొగ్గుల సాయికృష్ణ (రామగుండం 1), కె.రత్నాకర్ రెడ్డి (రామగుండం 2), దాసరి మల్లేశ్ (రామగుండం 3), నరేశ్ నేత (భూపాలపల్లి), అజ్మీరా అశోక్ కుమార్ (మణుగూరు), వన్నంరెడ్డి వీర నాగేంద్ర సాగర్ (కొత్తగూడెం), వసికర్ల కిరణ్ కుమార్ (కార్పొరేట్), కె.రామ్మోహన్ చారి (ఎస్టీపీపీ పవర్‌ప్లాంట్)లను ఏరియా కో ఆర్డినేటర్లుగా నియమించారు. సింగరేణి స్కూళ్లను పునరుద్ధరించాలి: సింగరేణి స్కూళ్లను పునరుద్ధరించి సీబీఎస్ఈ సిలబస్‌లో విద్యాబోధన చేయాలని కవిత డిమాండ్ చేశారు. కార్మికులు, వారి కుటుంబ సభ్యులకు కార్పొరేట్ హాస్పిటళ్లలో ఉచిత వైద్యం అందించాలని కోరారు. అన్ని రీజియన్లలో కార్మికుల కోసం కొత్త క్వార్టర్స్ నిర్మించాలని కోరారు. జైపూర్ పవర్ ప్లాంట్ రెండో దశ పనుల అంచనా పెంపులో భారీ కుంభకోణం జరుగుతోందని ఆరోపించారు.

# ధాన్యం రవాణాకు వాహనాలు అందుబాటులో ఉంచాలి

15 శాతం మాత్రమే నిర్మాణాలు ప్రారంభమయ్యాయని, మిగిలిన వాటిని వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. భూ భారతి చట్టం కింద పైలట్ మండలాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ప్రజల నుంచి వచ్చిన భూ సమస్యల దరఖాస్తులను పరిష్కరించి జూన్ 2న పట్టాలు పంపిణీ చేయాలన్నారు. వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ వానాకాలం పంట సాగుకు వ్యవసాయ శాఖ సన్నద్ధం కావాలని, విత్తనాలు, ఎరువుల కొరత రాకుండా కలెక్టర్‌లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రుతుపవనాలు వస్తున్న నేపథ్యంలో పెండింగ్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్లకు సీఎస్ కె.రామకృష్ణారావు సూచించారు.

# 5న విచారణకు కేసీఆర్

కాళేశ్వరం ప్రాజెక్టులో ఒక భాగం కాగా, మొత్తం కాళేశ్వరం ప్రాజెక్టు పనికిరాదంటూ ప్రభుత్వం చేస్తున్న వాదనలపైనా కేసీఆర్ కమిషన్‌కు వివరణ ఇస్తారని బీఆర్ఎస్ వర్గాలు వెల్లడించాయి. కమిషన్ విచారణకు హాజరుకానున్నట్టు ఈటల రాజేందర్ ఇప్పటికే ప్రకటించగా, కేసీఆర్ ఆదేశాలకు అనుగుణంగా హరీశ్‌రావు విచారణకు హాజరుపై నిర్ణయం తీసుకునే అవకాశముంది.

**యూకే, అమెరికా పర్యటనకు కేటీఆర్**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు మంగళవారం ఉదయం యూకే, అమెరికా పర్యటనకు బయలుదేరి వెళ్లారు. కేటీఆర్ ఈ నెల 30న యూకేలోని వార్విక్ యూనివర్సిటీ సైన్స్ పార్క్‌లోని రీసెర్చ్ సెంటర్‌లో ప్రాగ్మాటిక్ డిజైన్ సొల్యూషన్స్ లిమిటెడ్ సంస్థ కొత్త నాలెడ్జ్ పార్క్‌ను ఆవిష్కరిస్తారు. లండన్‌లో జరిగే ఇతర కీలక కార్యక్రమాల్లోనూ ఆయన పాల్గొంటారు. అనంతరం అమెరికాకు చేరుకుని జూన్ 1న డల్లాస్‌లో జరిగే పార్టీ రజతోత్సవ సభ, 2న జరిగే రాష్ట్ర అవతరణ వేడుకల్లో పాల్గొంటారు. జూన్ 6న తిరిగి హైదరాబాద్‌కు చేరుకోవాల్సి ఉండగా, కేసీఆర్ కాళేశ్వరం కమిషన్ ఎదుట హాజరు కావాలనుకుంటున్న నేపథ్యంలో జూన్ 4నే ఆయన నగరానికి వస్తారని పార్టీ వర్గాలు తెలిపాయి. మరోవైపు ఫార్ములా ఈ రేసు కేసులో విచారణకు హాజరు కావాల్సిందిగా కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. కాగా తాను అమెరికా పర్యటన నుంచి వచ్చిన తర్వాత విచారణకు హాజరవుతానని తెలుపుతూ ఆయన ఏసీబీకి లేఖ రాశారు. జూన్ రెండో వారంలో కేటీఆర్ విచారణకు హాజరయ్యే అవకాశముంది.

# జూన్ 2న యువ వికాసం మంజూరు పత్రాలు

జిల్లా, నియోజకవర్గ స్థాయిలో ఒకేసారి రాష్ట్రవ్యాప్తంగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. జూన్ 16వ తేదీ నుంచి స్వయం ఉపాధి యూనిట్ల ప్రారంకోత్సవాలను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. గాంధీ జయంతి నాటికి యూనిట్లన్నీ గ్రౌండింగ్ అయ్యేలా లక్ష్యాన్ని నిర్దేశించుకున్నామని తెలిపారు. జిల్లా ఇన్‌చార్జ మంత్రులు, కలెక్టర్లతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు. సంక్షేమ శాఖ అధికారులు బ్యాంకర్లతో తరచూ మాట్లాడుతూ స్వయం ఉపాధి పథకాన్ని విజయవంతంగా పూర్తిచేయాలన్నారు. సమావేశంలో సీఎస్ రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ఎస్సీ అభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి ఎన్.శ్రీధర్, బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ బాల మాయాదేవి, మైనార్టీ సంక్షేమ శాఖ కమిషనర్ యాస్మిన్ బాషా తదితరులు పాల్గొన్నారు. కీర్తి ప్రతిబింబించేలా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు: తెలంగాణ రాష్ట్ర చరిత్ర, కీర్తి ప్రతిబింబించేలా ఆవిర్భావ వేడుకలు నిర్వహించాలని, ఇందు కోసం ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు చేసుకోవాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఉన్నతాధికారులకు సూచించారు. ఆవిర్భావ దినోత్సవ సమన్వయ సమావేశం మంగళవారం సచివాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఆవిర్భావ వేడుకల ఏర్పాట్లపై భట్టి సమీక్షించారు. సమావేశంలో భాగంగా భట్టి మాట్లాడుతూ ఈసారి అవతరణ వేడుకలకు అతిథులుగా జపాన్ మేయర్‌తో పాటు మిస్‌వరల్డ్ విజేతలు హాజరవుతారని, ఇందుకు తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.



## కల్వకుర్తి లో ఘనంగా జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి

కల్వకుర్తి మే 27 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి పట్టణం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉదయం భారత దేశం మొట్ట మొదటి ప్రధాన మంత్రి భారత రత్న జహవర్ లాల్ నెహ్రూ వర్ధంతినీ నిర్వహించారు. సందర్భంగా కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, ఎస్సీ,ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు జిల్లెల్ల రాములు నెహ్రూ యొక్క చిత్ర పటానికి నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి,మిర్యాల శ్రీనివాస్ రెడ్డి,నాయకులు పాండురంగారెడ్డి, మాజీ సర్పంచ్ దామోదర్ గౌడ్,చిత్తారి శ్రీను, ఆంజనేయులు, జమ్మల శ్రీకాంత్, శేఖర్, సైదులు యాదవ్, రామకృష్ణ, శ్రీధర్, జంగయ్య గౌడ్, పడకంటి వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు






## విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాసం, చిత్రలేఖనం పోటీలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 27 సామాజిక సమరసత వేదిక జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో మహారాణి అహల్యాబాయ్ హొల్కర్ త్రిశతాబ్ది ఉత్సవ ముగింపు కార్యక్రమము గీత విద్యాలయం జగిత్యాలలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యా సరచన, ఉపన్యాసం, చిత్రలేఖనం మొదలైన అంశాలలో పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానము చేయడమైనది. బహుమతి ప్రధాన%శీ% కార్యక్రమంలో డాక్టర్ అంకం లక్ష్మణ్, అరుణ దంపతులు పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో సామాజిక సమరసత వేదిక జిల్లా అధ్యక్షులు చిట్ల గంగాధర్, గౌరవాధ్యక్షులు కనికరం లచ్చన్న, కార్యదర్శి సోమిరెడ్డి భూమిరెడ్డి, ఉపాధ్యక్షులు సింహరాజు, సూర్యనారాయణ, ఆకుతోట వెంకటరమణారెడ్డి మరియు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఇల్లెందుల పురుషోత్తం, భోంధూకురి శ్రీనివాస్, భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏసిఎస్ రాజు, సంఘ ప్రముఖులు అశోక్ రావు, లక్ష్మణరావు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## పారిశుద్ధ్య కార్మికుడికి ఆర్థిక సహాయం అందించిన -డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామానికి చెందిన పారిశుద్ధ కార్మికుడు పల్లెపాటి యాదగిరి ప్రమాదవశాత్తు తలకు బలమైన గాయం తగలడంతో హైదరాబాద్ హాస్పిటల్ లో ఐ సి యు లో చికిత్స పొందుతున్న యాదగిరిని పరామర్శించి, మెరుగైన వైద్యం అందించాలని వైద్యులతో మాట్లాడి యాదగిరి కుటుంబ సభ్యులకు హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం 10,000/వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు బిఆర్ఎస్ జిల్లా నాయకులు సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

## మిర్యాలగూడలోని పలు ప్రాంతాల్లో ఫర్టిలైజర్స్ ,సీడ్స్ షాపులు తనిఖీ

మిర్యాలగూడ మే 27:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణము, రూరల్ ప్రాంతాలలోనూ నిర్వహిస్తున్న విత్తనాల షాపులు ఫర్టిలైజర్స్ షాపులను మండల వ్యవసాయ అధికారితో పాటు పోలీసు డిపార్ట్మెంట్ వన్టౌన్ సిఐ మోతి రాము, టూ టౌన్ సిఐ రాంనర్సయ్య, రూరల్ ఎస్ఐ లక్ష్మయ్య, జాయింట్ ఇన్స్పెక్షన్ నిర్వహించి వారి రికార్డులను బిల్ బుక్కులను ఇన్వాయిస్లను తనిఖీ చేసి నకిలీ విత్తనాల నిర్మూలనకు, ఎవరైనా విత్తన డీలర్లు నకిలీ విత్తనాలు విక్రయిస్తే వారిపై కఠిన చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. బిల్ బుక్కులు రికార్డులు స్టాక్ రిజిస్టర్లు అన్ని సక్రమంగా నిర్వహించాలని వారిని మిర్యాలగూడ మండల వ్యవసాయ అధికారి, సహాయ వ్యవసాయ సంచాలకులు ఆదేశించారు. డీలర్లు ఎంఆర్పికి మించి విత్తనాలు విక్రయించరాదని ఆదేశించారు. ఎవరైనా డీలర్లు నకిలీ విత్తనాలు విక్రయించినట్లయితే వారిపై శాఖాపర చర్యలు తీసుకొని వారి లైసెన్సు రద్దు చేస్తామని హెచ్చరించారు.

# పేదలకు భారంగా ఇందిరమ్మ ఇండ్లు.. ప్రభుత్వ షరతులతో అవస్థలు

**600 చదరపు అడుగులకు మించరాదని లేకుంటే ఇల్లు రద్దు చేస్తామన్న ప్రభుత్వం**

**కాంగ్రెస్ కార్యకర్తలకె ఇందిరమ్మ ఇండ్లు అని జోరుగా ప్రచారం.. నిరుత్సాహపడుతున్న నిరుపేదలు**

**యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్**



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : ఇందిరమ్మ ఇండ్లు వాటి లబ్ధిదారులకు భారంగా మారాయి. రాయితీ ధరలకు స్టీల్, సిమెంట్ ఇప్పిస్తామని ప్రభుత్వం చెప్పిన మాట ప్రకటనకే పరిమితమైంది. ఇంతవరకు అది అమలుకు నోచుకోలేదు. ఇసుకను ఉచితంగా ఇస్తున్నప్పటికీ రవాణా చార్జీలు తడిసి మోపెడవు తున్నాయి. మంజూరు పత్రాలు వచ్చాక లబ్ధిదారులు సిమెంటు, ఇటుక, స్టీలు, కిటికీలు, దర్వాజలు సొంతగా రూ.2 లక్షల వరకు ఖర్చు చేస్తేగాని మొదటి బిల్లు వచ్చే పరిస్థితి లేదు. ప్రభుత్వ షరతులతో అవస్థలు జిల్లావ్యాప్తంగా ఇండ్లను మం జూరు చేసింది. ఇల్లు మంజూరైన 45 రోజుల్లోగా నిర్మాణ సామాగ్రి సమకూర్చుకోవాలని, 90 రోజుల్లోగా ఇంటి నిర్మాణం పూర్తిచేయాలని షరతులు విధించింది. రెక్కల కష్టంపై జీవించే నిరుపేద లబ్ధిదారులు ఒకేసారి రూ.2 లక్షలు సమకూర్చుకోలేక సతమతమవుతున్నారు. చేతిలో సరిపడా డబ్బులేక, అప్పు ఇచ్చే నాథుడు లేక, ఎలా ముందుకుసాగాలో అర్థంగాక చాలామంది లబ్ధిదారులు ఇండ్ల మంజూరు పత్రాలను పక్కన పడేశారు.600 ఎస్ఎఫ్టీ సరిపోదంటున్న లబ్ధిదారులుఇందిరమ్మ ఇంటి వైశాల్యం 600 చదరపు అడుగులకు మించరాదని, లేకుంటే ఇల్లు రద్దు చేస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నిబంధన కూడా చాలామంది లబ్ధిదారులకు ప్రతిబంధకంగా మారింది. ప్రభుత్వ నిబంధన ప్రకారం 70 గజాల్లోపు స్థలంలోనే ఇంటి నిర్మాణం చేపట్టాలి. కానీ, చాలా మందికి అంతకన్నా ఎక్కువ విస్తీర్ణంలో స్థలాలు ఉన్నాయి. కుటుంబసభ్యుల సంఖ్య కూడా ఎక్కువగా ఉండటంతో 600 చదరపు అడుగుల ఇల్లు తమకు సరిపోదని, అంతకన్నా ఎక్కువ విస్తీర్ణంలో నిర్మాణాలు చేపట్టేం దుకు అనుమతించాలని వారు కోరుతున్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని కేంద్ర ప్రభుత్వ పీఎంఏవైతో అనుసంధానం చేయడం, గరిష్ఠంగా 600 చదరపు అడుగుల్లోనే ఇల్లు నిర్మించాలని కేంద్ర ప్రభుత్వం నిబంధన విధించడంతో రాష్ట్ర ప్రభుత్వం కూడా ఏమీ చేయలేని పరిస్థితి నెలకొన్నది.ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక కాంగ్రెస్ కార్యకర్తలకె జరుగుతుందని భారీగా ప్రచారం జరుగుతుంది. ఈ ప్రచారంతో నిరుపేదలు ఇండ్లు రావేమోనని అయోమయం లో ఉన్నారని తెలుస్తుంది అన్నారు

# రైతులకు ఆయిల్ పామ్ సాగుపై అవగాహనా కార్యక్రమం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 27 : ఉద్యాన శాఖ, లోహియా ఎడిబుల్ ఆయిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో రైతులకు ఆయిల్ పామ్ సాగు పై అవగాహనా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి.హెచ్.ఎస్.ఓ శ్రీ శ్యాంప్రసాద్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ మొక్క నాటిన 3 సంవత్సరాల నుండి దిగుబడి ప్రారంభమై 30 సంవత్సరాల వరకు కొనసాగునని తెలిపారు. మొక్కలను 90% సబ్సిడీ పై 20 రూ./- లకే ఇస్తున్నామని, డ్రిప్ పై 80%-100% సబ్సిడీ అందిస్తున్నామని, ప్రతి ఎకరానికి 4200/- సంవత్సరానికి చొప్పున 4 సంవత్సరాల వరకు నిర్వహణ ఖర్చులు చెల్లిస్తున్నామని, జిల్లాలో ఇప్పటివరకు 4700 ఎకరాలలో ఆయిల్ పామ్ తోటలు ఉన్నాయని, వరి పంటతో పోలిస్తే అకాల వర్షాలు, వడగళ్ళ వానల వల్ల నష్టం ఉండదని, కోతుల బెడద ఉండదని,1993 ఆయిల్ పామ్ చట్టం ప్రకారం గెలలను ప్రభుత్వం నిర్ధారించిన రేట్ కు కంపెనీ కొనుగోలు చేస్తుందని తెలిపారు. డిఎఓ భాస్కర్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో 30 సంవత్సరాల నుండి ఆయిల్ పామ్ సాగు చేస్తూ అధిక ఆదాయాన్ని పొందుతున్నారని, ఇక్కడి రైతులు కూడా వరి విస్తీర్ణన్ని తగ్గించి ఆయిల్ పామ్ సాగు చేయాలనీ సూచించారు. లోహియా సిఈఓ సిద్ధాంత్ లోహియా మాట్లాడుతూ యశ్వంతరావు పేట గ్రామంలో సెప్టెంబర్ 4 న ఫ్యాక్టరీ శంకస్థాపన చేస్తున్నామని, ప్రతి రైతు ను బంగారు రైతుగా చేసే దిశగా కంపెనీ తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. అందులో భాగంగా కొత్తగా ఆయిల్ పామ్ పెట్టుకునే రైతులకు బంగారు మరియు వెండి స్కీమ్స్ గురించి వివరించారు. ఎల్డిఏం మాట్లాడుతూ ఆయిల్ పామ్ పెట్టె రైతులకు ఎకరానికి 50000/- టర్మ్ లోన్ ఇస్తున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు పండించే వరి నిల్వలు అవసరానికి మించి ఉన్నాయని, కూలీల కొరత అధికంగా ఉందని, వరికి వచ్చే చీడపీడల సమస్య ఎక్కవగా ఉండడం వల్ల లాభసాటి పంటలు పండించాలని, ఆయిల్ పామ్ పంట నే దానికి ప్రత్యామ్నాయమని తెలిపారు. ఆయిల్ పామ్ లో అరటి, బొప్పాయి, వక్క, కోకో వంటి అంతర పంటలు వేసుకొని అదనపు ఆదాయం పొందవచ్చని, ఈ సంవత్సరంలో 3750 ఎకరాలలో ఆయిల్ పామ్ నాటుటకు లక్ష్యం ఉందని తెలిపారు. ప్రతి గ్రామంలో ఆయిల్ పామ్ పైఅవగాహన పెంపొందించడానికి లోహియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రచార రథాలను కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయిల్ పామ్ పంటను సాగు చేస్తున్న కొంతమంది ఆదర్శ రైతులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్, ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి శ్యామ్ ప్రసాద్, జగిత్యాల ఆర్డిఓ, లోహియా సిఈఓ సిద్ధాంత్ లోహియా, మార్కెటింగ్ మేనేజర్ ప్రదీప్ పట్నాయక్, జగిత్యాల్ ఏడిఎ తిరుపతి నాయక్, ఉద్యాన అధికారులు, లీడ్ బ్యాంక్ మేనేజర్ , యు బి ఐ చీఫ్ మేనేజర్, లోహియా జిల్లా మేనేజర్ విజయ్ భరత్, క్షేత్ర సిబ్బంది, డ్రిప్ కంపెనీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.




## ముస్లిం ప్రవక్త పై అనుచిత వ్యాఖ్యలు చేసిన చిలుక ప్రవీణ్‌పై చర్యలు తీసుకోవాలని వినతి పత్రం


మిర్యాలగూడ మే 27:-( వార్త మిర్రర్) ప్రవక్త మహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ యూ ట్యూబ్ లో ప్రసారం చేసి ముస్లింల మనోభావాలను దెబ్బ తీసిన చిలకా ప్రవీణ్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని, యు న్యూస్ యూ ట్యూబ్ చానల్ ను రద్దు చేయాలని కోరుతూ మిర్యాలగూడ డిఎస్పి కె.రాజశేఖరరాజుకు, సబ్ కలెక్టరేట్ డిప్యూటీ తహశీల్దార్ చాంద్ కు మంగళవారం సమర్పించిన వినతిపత్రంలో మిర్యాలగూడ జమైతే ఉలేమా నియోజకవర్గ బాధ్యులు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యు న్యూస్ ఛానల్ లో చిలుకా ప్రవీణ్ ప్రవక్త మహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల అనుచిత వ్యాఖ్యలను వ్యతిరేకిస్తూ అతని యూట్యూబ్ ఛానల్ ని రద్దు చేయాలని కోరుతూ అతని మీద 295 సెక్షన్ కింద అతనిపై తీసుకోవాలని కోరారు. అతను భారత రాజ్యాంగంలోనీ ఆర్టికల్ 25, 26, 28 ను ధిక్కరించారని ఆరోపించారు. ఇలాంటి వారితో, ఇలాంటి చానెల్ తో ప్రశాంతంగా ఉన్న రాష్ట్రంలో కుల, మతాల మధ్య వర్గ వైషమ్యాలు సృష్టించేలా ఉన్నాయనీ వెంటనే అతనిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉలేమా నియోజకవర్గ బాధ్యులు మౌలానా వలియుల్లా, ముఫ్తీ ఇమ్రాన్, ముఫ్తీ ఉమర్ అఖిల్, ముఫ్తీ సలీం, ముఫ్తీ నజ్ముద్దీన్, మౌలానా అబ్దుల్ మన్నాన్, మౌలానా అతాఉర్రహమాన్, అమీర్ షరీఫ్, ఎఐఎంఐఎం నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శి సయ్యద్ ఫరూక్, బిఎంపి పట్టణ అధ్యక్షుడు మొహసిన్, మర్కజ్ పాషా, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు



# విద్యుత్ సామాగ్రి వెంటనే పంపిణీ చేయాలి

**ట్రాన్స్కో ఆఫీస్ ముందు ధర్నా వినతిపత్రం అందజేత**

మిర్యాలగూడ మే 27:- (వార్త మిర్రర్): వ్యవసాయానికి అవసరమైన మోటర్లు ట్రాన్స్ఫార్మర్లు మంజూరైనప్పటికీ విద్యుత్ సామాగ్రి అందించకపోవడంతో రైతుల ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే విద్యుత్ సామాగ్రి పంపిణీ చేయాలని రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం విద్యుత్ డివిజన్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత సీజన్లో వ్యవసాయానికి మోటర్లు, ట్రాన్స్ఫార్మర్లు అవసరం ఉందని రైతులు డీడీలు సిద్ధం చేసుకుని ఎదురుచూస్తున్నారని గత యాసంగి సీజన్ పూర్తయి ఇప్పుడు వానకాలం సీజన్ మొదలైందని ఆయన ఇప్పటివరకు ట్రాన్స్ఫార్మర్లు మోటర్లు బిగించలేదని ఆరోపించారు. ముఖ్యంగా నల్గొండ స్టోర్లో విద్యుత్ సామాగ్రి పంపిణీ చేయడం లేదని ఆరోపించారు. డీడీలు కట్టి, శాంక్షన్లై, వర్క ఆర్డర్ ఇచ్చినప్పటికీ మెటీరియల్ లేక విద్యుత్ పనులు ప్రారంభం కావడం లేదని ఇదేమిటిని అధికారుల ప్రశ్నిస్తే కాంట్రాక్టర్లకు అడగాలని సూచిస్తున్నారని, కాంట్రాక్టర్లను అడిగితే మెటీరియల్ ఇవ్వడం లేదని సమాధానం చెబుతున్నారని దీనివల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా ఓఆర్సి కింద దరఖాస్తు చేసుకున్న పోల్స్ ఇవ్వడం లేదని చెప్పారు తక్షణమే విద్యుత్ మెటీరియల్ అందించి రైతులకు కరెంటు ఇబ్బందులను తొలగించాలని డిమాండ్ చేశారు. అనంతరం డివిజన్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్, నాయకులు డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, బావాండ్ల పాండు, ఎం.రవినాయక్, రైతు సంఘం నాయకులు పాదూరి శశిధర్ రెడ్డి, గోవింద్రెడ్డి, పి.గోవర్ధన సైదమ్మ కొన్ రెడ్డి వెంకట్ రెడ్డి, కందుకూరి రమేష్, పిల్లుట్ల సైదులు, నాగురుహుస్సేన్, చౌగాని వెంకన్న, నాగేశ్వరరావు నాయక్ పాల్గొన్నారు.



# ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సేవలు మరువలేనివి

**గర్భిణీలకు మెడికల్ కిట్ల పంపిణీ**

**ప్రతి పేదవారి అభివృద్ధే లక్ష్యం ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్**

కల్వకుర్తి మే 27 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి మండలంలోని పంజుగుల, తుర్కలపల్లి, గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సహకారంతో గ్రామంలోని గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్లని పంపిణీ చేయడం జరిగింది. తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్, బిఆర్ఎస్ బీసీ ప్రధాన కార్యదర్శి శేఖర్ గౌడ్,మాజీ ఉప సర్పంచ్ బీమయ్యి,మాజీ వార్డ్ సభ్యులు ఖాజా,బిఆర్ఎస్వి వైస్ ప్రెసిడెంట్ నాగరాజు, కాంపల్లీ రాములు ,శ్యామ్, మల్లయ్య, పరుషరాములు ,రమేష్,సలాం, భాస్కర్ ,వెంకటయ్య,సత్యనారాయణ,రాముల, సైదులు, అంగ న్వాడి టీచర్ అలివేలు,ఆశ వర్కర్లు చంద్రకళ, అరుణ,గ్రామ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.





## దూరదర్శన్ ఆట-పాట

## సీజన్-2 కు ఎంపికైన జానపద గాయని ఆది మల్ల మౌనిక

మిర్యాలగూడ, మే 27 :-( వార్త మిర్రర్) నల్లగొండ జిల్లా మిర్యాలగూడ కు చెందిన ఆదిమల్ల మౌనిక సంజీవ దూరదర్శన్ యాదగిరి ఛానల్ లో బుధవారం నుండి ప్రారంభమయ్యే ఆటపాట ఎపిసోడ్ కు ఎంపికయింది. డిగ్రీ పూర్తి చేసుకొని జానపద రంగంలో పీజీ చేస్తున్న మౌనిక కళ లపై తనకున్న మక్కువతో తెలంగాణ జానపద గాయనిగా, వివిధ ఈవెంట్లో సినిమా పాటలు ఆలపిస్తూ మంచి గాయనిగా రాణిస్తూ ఉంది. ప్రస్తుతం మౌనిక సంజీవ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో జానపద రంగంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చదువుతూ టీవీలలో వచ్చే వివిధ ప్రోగ్రాములలో తన నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ ఉంది. గతంలో మధుప్రియ నిర్వహించిన బతుకుబాట ప్రోగ్రాంలో కూడా సెలెక్ట్ అయి మంచి గాయనిగా గుర్తింపు పొందింది. ఈ సందర్భంగా ఆది మల్ల మౌనిక మాట్లాడుతూ భవిష్యత్తులో ఒక మంచి సింగర్ గా గుర్తింపు పొందా లనే లక్ష్యంతో ముందుకు పోతున్నట్లు తెలిపారు. దూరదర్శన్ ఆటపాట కార్యక్రమంలో సెలెక్ట్ అయినందుకు తెలంగాణ ఉద్యమ కళాకారులు మరియు మిర్యాలగూడ కళావేదిక సభ్యులుమౌనిక ను అ భినందించారు.

## మకాం మారుస్తూ లేడీ కిలాడి రోజోక చోట సెల్ ఫోన్ల చోరీ

### డాక్టర్, ఐఏఎస్, పోలీస్ అధికారి కూతురు

### అంటూ మగవారిపై వలపు వల కిలాడి కటకటాల పాలు




మిర్యాలగూడ, మే 27:- (వార్త మిర్రర్)ఆ లేడి మహా కిలాడి... పుట్టింది గిరిజన తండా అయినా మనుషులను మాటలతో మాయ చేయటం, పురుషులకు వలపు వలవేసి దోచేయటం, తరచూ మకాం మారుస్తూ స్నేహంగా నటిస్తూ విలువైన సెల్ ఫోన్ లు కొట్టేయడం మరోచోటికి మకాం మారటం నిత్యకృత్యాలుగా మారాయి. రాష్ట్రంలో హైదరాబాద్ నల్గొండ సహా అనేక చోట్ల కేసులు నమోదైనాయి. తన బుద్ధి మార్చుకోకుండా తిరిగి అలాంటి పనే చేస్తూన్న మాయదారి లేడి ఆట కట్టించారు మిర్యాలగూడ పోలీసులు. మిర్యాలగూడ మండలం లావుడితండాకు చెందిన సరిత అలియాస్ డాక్టర్ ప్రత్యూష ఐఏఎస్ ను మిర్యాలగూడ ఒన్ టౌన్ పోలీసులు అదుపులోకి తీసుకొని రిమాండ్ చేశారు. సదరు మహిళ పట్టణంలోని బోటింగ్ పార్క్, హౌసింగ్ బోర్డ్, రెడ్డి కాలనీ తదితర ప్రాంతాల్లో అద్దె ఇంట్లో ఉంటూ సమీప మహిళలతో పరిచయం పెంచుకొని అతని చూసి వారి సెల్ ఫోన్లు కొట్టేయడంతో బాధితుల ఫిర్యాదుపై సరితను అదుపులోకి తీసుకున్న పోలీసులు ఆమె నుండి ఐదు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి కోర్టుకు రిమాండ్ చేసినట్లు సిఐ మోతిరామ్ తెలిపారు. కాగా విచారణలో కిలాడీ లేడీ గురించి విస్తు పోయే నిజాలు బయటపడినట్లు విశ్వసనీయ సమాచారం. సరితపై మలక్ పేట, చైతన్యపురి, ఉప్పల్, నల్గొండలో పలికేసులు నమోదైనట్లు సమాచారం. తాను పోలీస్ అధికారి పోతున్నట్టు ఏడాది క్రితం ఓ వైద్యున్ని బ్లాక్ మెయిల్ చేసి ఐదు లక్షలు వసూలు చేసినట్లు సమాచారం. మూడు రోజుల క్రితం 100 కాల్ ద్వారా వనస్థలిపురం పోలీసులను సరిత ముప్పు తిప్పలు పెట్టినట్లు, డీఎస్పీ సతీమణి అంటూ ఖాకీలకు నమ్మించినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఎట్టకేలకు మిర్యాలగూడ పోలీసులు కిలాడీ లేడీ ఆట కట్టించి కటకటాల వెనక్కి నెట్టారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




## కొండమల్లేపల్లి నూతన

## ఎస్సై రమేష్ ను సత్కరించిన సైనిక్ దళ్ నాయకులు

కొండ మల్లేపల్లి మే 27 వార్త మిర్రర్ : నల్గొండ జిల్లా ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ ఆధ్వర్యంలో నూతనంగా విచ్చేసిన కొండమల్లేపల్లి ఎస్సైగా రమేష్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంలో ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దళిత రత్న డా.బుర్రి వెంకన్న, డివిజన్ కన్వీనర్ జిల్లా రాములు సంఘం సభ్యులు ఘనంగా సన్మానం చేశారు తనంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం కొండమల్లేపల్లి పరిసర ప్రాంతాలలో ఉన్నటువంటి అసమానతులను తొలగించి ప్రజా హక్కులు దళితుల హక్కులను కాపాడాలని కోరడం జరిగింది. అనంతరం కొండమల్లేపల్లి నూతన ఎస్సై మాట్లాడుతూ భారత రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కోసం మేము ప్రజలకు మా సేవలు ఎల్లవేళలా ఇస్తామని లా అండ్ ఆర్డర్. ప్రకారం మా సేవలు ఉంటాయని ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల కోసం పోలీస్ యంత్రాంగం పనిచేస్తుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి కన్వీనర్ మేదరి ప్రసాద్ అన్నపాక సంజీవ ఖండేస్ల వెంకన్న రాంబాబు. తదిత రులు పాల్గొన్నారు.



## మహానాడుకు తరలి వెళ్లిన సికింద్రాబాద్ టిడిపి శ్రేణులు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 27.... సికింద్రాబాద్ నియోజకవర్గం నుంచి పలువురు టిడిపి శ్రేణులు ఏపీలో జరుగుతున్న మహానాడు కార్యక్రమానికి తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు తార్నాక డివిజన్ అధ్యక్షులు గండికోట విజయ్ కుమార్, అడ్డగుట్ట డివిజన్ అధ్యక్షులు కాత విజయ్ కుమార్,నాలుబందు శ్రీనివాస్, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు టి.రవీందర్, టి టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి సంధ్య పోగు రాజశేఖర్ , విక్రమ్ , రామారావు పాల్గొన్నారు.

# నాటని చెట్లకు హడావిడిగా 70 లక్షల బిల్లు

### ఎవెన్యూ ప్లాంటేషన్ జరగనే లేదు..ఎలా చెల్లించారు

### మిర్యాలగూడ మున్సిపాలిటీ లో అధికారుల ఇష్టా రాజ్యమా?

### మాజీ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్.



మిర్యాలగూడ, మే 27:-( వార్త మిర్రర్) నాటని చెట్లకు హడావిడిగా బిల్లు ఎలా చెల్లించారు.ఎవెన్యూ ప్లాంటేషన్ జరగనే లేదని మాజీ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ ప్రశ్నించారు. స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ బైపాస్ రోడ్ లో అవెన్యూ ప్లాంటేషన్ పేరిట లక్షల రూపాయలు నిధులు స్వాహ్ చేసారని రూ 70 లక్షలు ఎలా చెల్లించారని ఆరోపించారు.మిర్యాలగూడ మున్సిపాలిటీ లో అధికారుల ఇష్టా రాజ్యమా? అని ప్రశ్నించారు. 2023లో బైపాస్ రోడ్డు వెంట చెట్లు నాటేందుకు మూడు నెలల చెట్లు నాటడం పూర్తి చేయాలని టెండర్లు పిలిచారని నాటి నుండి ఇప్పటివరకు బైపాస్ వెంట ఎలాంటి చెట్లను నాటలేదని 2023 లో పిలిచిన టెండర్లకు మున్సిపల్ కాంట్రాక్టు చట్టాలను పక్కదారి పట్టించి ఇప్పుడు మున్సిపల్ అధికారులు హడావుడిగా బిల్లు చేసి 70 లక్షల విడుదల చేసారని ఆయన ఆరోపించారు. మున్సిపల్ నిబంధనలన్నీ అధికారులకు అనుగుణం గా మార్చుకొని ఇష్టారాజ్యం వ్యవహరిస్తున్నారన్నారు.సదరు కాంట్రాక్టర్ సరిగా పనిచేయకపోవడము తో అప్పుడు ఉన్న



మున్సిపల్ కమీషనర్, మున్సిపల్ ఇంజనీర్,మున్సిపల్ ఏ ఈ బిల్ రికార్డు చేయలేదని వివరించారు. 2023వ సంవత్సరం లో శాసనసభ ఎన్నికలు జరగడం రేవంతరెడ్డి నాయకత్వం లో కొత్త ప్రభుత్వం ఏర్పాటు అయిందని,ఫిబ్రవరి నెలలో అప్పుడు ఉన్న మున్సిపల్ కమీషనర్ మున్సిపల్ ఇంజనీర్ మున్సిపల్ ఏ ఈ లు బదిలీ అయ్యారు, అనంతరం కొత్తగా వచ్చిన కమీషనర్ ,మున్సిపల్ ఇంజనీర్ ,ఏ ఈలు వచ్చిన తర్వాత కూడా కాంట్రాక్టర్ చెట్లు పెట్టలేదని బైపాస్ రోడ్ లో ఒక్క చెట్టు కుడా ఈ కాంట్రాక్టర్ నాటలేదన్నారు. అయినప్పటికీ ప్రస్తుతకమీషనర్ , మున్సిపల్ ఇంజనీర్,ఏ ఈ లు హడావిడిగా బిల్స్ రికార్డు చేసి చెక్ ఇచ్చారని తాను మున్సిపల్ చైర్మన్ గా ఉన్న సమయంలో పని చేయలేదన్నారు. ఈ విధంగా చేయని పనులకు బిల్లులు మంజూరు చేయడం అనేది మిర్యాలగూడ మున్సిపాలిటీ లో ఏనాడు కుడా ఇలా జరగలేదని, బైపాస్ అవెన్యూ ప్లాంటేషన్ విషయంలో విజిలేన్స్ ఎంక్వయిరీ చేయవల్చిందిగా స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, జిల్లా కలెక్టర్ ని కోరానన్నారు

## సీపీఐ దేవరకొండ

## పట్టణ కార్యదర్శిగా వలమల్ల ఆంజనేయులు:




దేవరకొండ మే 27 వార్త మిర్రర్ : ఈనెల 24న దేవరకొండ పల్లా పర్వత్ రెడ్డి భవన్ లో జరిగిన సిపిఐ దేవరకొండ పట్టణ 14వ మహాసభ లో పట్టణ నూతన కార్యదర్శి గా వలమల్ల ఆంజనేయులు, సహాయ కార్యదర్శులు గా తోటపల్లి నగేష్, జూలూరి జ్యోతిబుస్ 23మంది తో పట్టణ కౌన్సిల్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందిఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఇందిరమ్మ ఇండ్ల లిస్టులో అర్హుల లిస్టులో పేరు ఉన్నప్పటికీ సొంత స్థలం లేకపోవడంతో అనర్హులుగా మారుతున్న నిరుపేదలు వారికి పార్టీలకతీతంగా ప్రభుత్వమే స్థలం ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు ఇవ్వాలని పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వలన అసంపూర్తిగా గుంతల మయంగా ఉన్న రోడ్లను వెంటనే పూర్తి చేయాలని సంవత్సరాలు గడుస్తున్న శిలాఫలకాలకే పరిమితమైన రోడ్ల మరమ్మతులు వెంటనే పూర్తి చేయాలని పట్టణంలో ప్రధాన సమస్య మారతున్న కోతుల సమస్యను నివారించాలని మంచినీటి సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలు కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం రానున్న రోజుల్లో పట్టణ సమితి ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని వారన్నారు.



## ఆలూరు గ్రామ చెరువు ఏ ఒక్క కులానికి సొసైటి చేయొద్దు

## ఆలూరు గ్రామ కుల సంఘాలు కలెక్టర్ కు పిర్యాదు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 27జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఆలూరు గ్రామ పరిదిలో గల కొత్త చెరువు విషయమై గ్రామంలో ఏ ఒక్క కులానికి చెఱువును సొసైటి చెయడానికి గ్రామ పంచాయితీ ఏర్పడినప్పటి నుండి ఇప్పుటి పరకు సొసైటి చేయడానికి గ్రామ పంచాయితీ మరియు గ్రామ సభ తీర్మానము చేయలెదు. తమరికి ఏ ఒక్క కులం సొసైటి చేయమని వచ్చిన ఒక వేళ మీరు చెసినట్లయితె మీరు మిగతా కులాల వారికి అన్యాయం చేసిన వారు అవుతారు. కావున మా పై దయతలంచి మా గ్రామంలో ఏ ఒక్క కులానికి సొసైటీ చేయవద్దని అలూరు గ్రామ ప్రజల మనవి అని ఆలూరు గ్రామ కుల సంఘాలైన మున్నూరు కాపు సంఘం, పద్మశాలి సంఘం, గోనేకాపు సంఘం సభ్యులు సోమవారం రోజున ప్రజావాణి లో జగిత్యాల కలెక్టర్ కు పిర్యాదు చేశారు.



## రాజీవ్ యువ వికాసం

## ఇంటర్వ్యూలు నేడే చివరి అవకాశం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 27

జగిత్యాల జిల్లా రాయికల్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం లో రాజీవ్ యువ వికాసం ఇంటర్వ్యూలు మంగళవారం ముగశాయి. మండల ప్రత్యేక అధికారి, సీఈఓ గౌతమ్ రెడ్డి మంగళవారం దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు నిర్వహించి వివరాలు తెలుసుకున్నారు. మండలం లోని వివిధ గ్రామాల నుండి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఇంటర్వ్యూ లో పాల్గొన్నారు. మండలంలో మంగళవారం తో ఇంటర్వ్యూలు పూర్తి అయ్యాయని, ఇంకా ఎవరైనా ఉంటే బుధవారం వారికి చివరి అవకాశం కల్పిస్తున్నట్లు అధికారులు తెలిపారు.




## పాన్ నెంబర్ అర్థం తెలుసా..?

## పాన్ నెంబర్ వెనుక ప్రధాన రహస్యమిదే..!

పాన్ కార్డు అనేది దేశంలోని పౌరులకు ఆదాయపు పన్ను శాఖ అందించే ప్రత్యేక గుర్తింపు కార్డుఉ. పన్ను చెల్లింపుదారునికి పాన్ అనేది ఒక ముఖ్యమైన పత్రంగా ఉంటుంది.ముఖ్యంగా బ్యాంకు అకౌంట్ కావాలంటే పాన్ కార్డు అనేది తప్పని సరి చేశారు. ఈ నేపథ్యంలో అసలు పాన్ నెంబర్‌లోని అర్థం ఏంటి? అనేది చాలా మందికి తెలియదు. కాబట్టి పాన్ నెంబర్ అర్థాన్ని వివరంగా ఓ సారి తెలుసుకుందాం. పాన్ నెంబర్ అర్థం తెలుసా..? పాన్ నెంబర్ వెనుక ప్రధాన రహస్యమిదే..!పన్ను చెల్లింపుదారులు ఆదాయపు పన్ను రిటర్న్ దాఖలు చేసినప్పుడు, సాధారణ పౌరులు ఆస్తిని కొనుగోలు చేసినప్పుడు, అధిక-విలువ లావాదేవీలు చేసినప్పుడు, మ్యూచువల్ ఫండ్స్, షేర్లు మొదలైన వాటిలో పెట్టుబడులు పెట్టినప్పుడు పాన్ కార్డు తప్పనిసరి అవసరంగా మారుతుంది. అయితే మనలో చాలా మందికి ఇప్పటికీ పాన్ కార్డు నెంబర్ గురించి తెలియదు.పాన్ అనేది అన్ని ఆర్థిక లావాదేవీలు, కార్యకలాపాలను అనుసంధానించే ఒక ప్రత్యేక గుర్తింపు సంఖ్య. ఇది భారత పౌరులతో పాటు కంపెనీలు, ఇతర సంస్థలకు జారీ చేసే 10 అక్షరాల ఆల్ఫాన్యూమరిక్ గుర్తింపు సంఖ్య. ఈ నేపథ్యంలో పాన్ కార్డులోని నెంబర్‌కు ప్రత్యేక అర్థం ఉందని చాలా మందికి తెలియదు. కాబట్టి పాన్ కార్డు గురించి మరిన్ని వివరాలను చూద్దాం. పాన్ నంబర్ అర్థం పాన్ నిర్మాణం వైవిధ్యంగా ఉంటుంది. పాన్ కార్డులోని మొదటి మూడు అక్షరాలు నుంచి వరకు అక్షర శ్రేణితో ఉంటుంది.నాలుగో అక్షరం పాన్ హోల్డర్ రకాన్ని చూపుతుంది, అవి: వ్యక్తి, కంపెనీ, హెచ్‌యూఎఫ్, ఏఓపీ, బీఓఐ, ప్రభుత్వ సంస్థ, కృత్రిమ న్యాయవ్యవస్థ వ్యక్తి, స్థానిక అధికారం, సంస్థ, ట్రస్ట్ వివరాలను తెలుపుతుంది. ఆల్ఫాన్యూమరిక్ ఐడెంటిఫైయర్‌లోని ఐదో అక్షరం హోల్డర్‌కు సంబంధించిన చివరి పేరు లేదా ఎంటిటీ పేరుకు సంబంధించి మొదటి అక్షరాన్ని చెబుతుంది.అక్షరం తర్వాత ఉన్న నాలుగు సంఖ్యలు 0001 నుంచి 9999 వరకు ఉన్న సంఖ్యను తెలుపుతాయి.చివరి అక్షరం అక్షరమాల చెక్ అంకెను స్పష్టం చేస్తుంది. పాన్ కార్డు ధ్రువీకరణ ఇలామీరు ఎన్ఎస్‌డీఎల్ ఈ-గవర్నెన్స్ సర్వీస్ పోర్టల్‌ను సందర్శించడం ద్వారా మీ పాన్ కార్డును ఆన్‌లైన్‌లో ధ్రువీకరించవచ్చు.ఆదాయపు పన్ను ఇ-ఫైలింగ్ పోర్టల్ వెబ్‌సైట్‌కి వెళ్లాలి.'పాన్ స్థితిని ధ్రువీకరించండి ట్యాబ్‌ను ఎంచుకోవాలి.పేరు, మొబైల్ నంబర్, పుట్టిన తేదీ వంటి మీ పాన్ వివరాలను నమోదు చేయాలి. ఓటీపీతో ధ్రువీకరించండి, కంటిన్యూ బటన్ ఎంచుకుంటే ఓటీపీ వస్తుంది. ఆ ఓటీపీ ఎంటర్ మీ పాన్ ధ్రువీకరణ పూర్తి అవుతుంది.మరిన్ని బిజినెస్ వార్తల కోసం ఇక్కడ క్లిక్ చేయండి

## వారసత్వపు ఆస్తులపై కుమార్తెలకు

## హక్కు నిల్.. ప్రత్యేక పరిస్థితులు ఇవే.

ప్రస్తుత రోజుల్లో కుటుంబాల్లో ఆస్తి వివాదాలు సర్వసాధారణంగా మారాయి. సోదరుల మధ్య, తల్లిదండ్రులు, పిల్లల మధ్య, ఆడ బిడ్డల మధ్య కూడా ఆస్తి వివాదాలు తలెత్తుతూ ఉంటాయి. ముఖ్యంగా కుమార్తెలకు ఆస్తి వాటాపై ఎప్పటి నుంచో గొడవలు ఉంటూ ఉంటాయి. అయితే వారసత్వ ఆస్తిపై కుమార్తెలకు హక్కులు ఉంటాయి. కానీ కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో ఆ ఆస్తులపై కుమార్తెలకు హక్కులు ఉండవని నిపుణులు చెబుతున్నారు. హిందూ వారసత్వ (సవరణ) చట్టం, 2005 ప్రకారం కుమార్తెలకు వారి తండ్రి ఆస్తిలో సమాన హక్కులను కల్పించింది. అయితే ఈ హక్కు నిర్దిష్ట షరతులకు లోబడి ఉంటుంది. తండ్రి తన సొంత సంపాదనతో ఆస్తిని కొనుగోలు చేస్తే దానిపై అతనికి పూర్తి హక్కులు ఉంటాయి. అతను ఆస్తిని అమ్మినా, బహుమతిగా ఇచ్చినా, లేదా తన వీలునామాలో ఎవరికైనా ఇచ్చినా, నిర్ణయం పూర్తిగా అతనిదే. అది పూర్వీకుల ఆస్తి కాకపోతే కుమార్తెలకు ఆటోమేటిక్ చట్టపరమైన హక్కు ఉండదు. అయితే తండ్రి తన వీలునామాలో కుమార్తె గురించి పేర్కొంటే ఆమె ఆస్తికి అర్హులు అవుతుంది.2005 కి ముందు విభజనపూర్వీకుల ఆస్తిని 2005 కి ముందు చట్టబద్ధంగా విభజించి రిజిస్టర్ చేస్తే, కుమార్తెలు దానిపై హక్కులు పొందలేరు. కోర్టులు అలాంటి మునుపటి విభజనలను చెల్లుబాటు అయ్యేవిగా సమర్థించాయి. అయితే విభజన అసమానంగా ఉంటే దానిని కోర్టులో సవాలు చేయవచ్చుబహుమతిగా ఇచ్చిన ఆస్తిపూర్వీకులు ఆస్తిని ఎవరికైనా బహుమతిగా ఇచ్చి, ఆ గిఫ్ట్ డీడ్ చట్టబద్ధంగా చెల్లుబాటు అయితే కుమార్తెలకు ఆ ఆస్తిపై హక్కు ఉండదు. చట్టబద్ధంగా ఇచ్చిన అలాంటి బహుమతులను చట్టం రద్దు చేయదు. హక్కు విడుదలకుమార్తె డబ్బు లేదా ఇతర ప్రయోజనాల కోసం ఆస్తిలో తన వాటాను స్వచ్ఛందంగా వదులుకునే ఒప్పందంపై సంతకం చేస్తే ఉదాహరణకు, ఆమె తన హక్కును కోల్పోతుంది. అయితే ఒప్పందం ఒత్తిడి లేదా మోసంతో సంతకం చేస్తే ఆమె దానిని కోర్టులో సవాలు చేయవచ్చు. వీలునామా నుంచి మినహాయింపుతండ్రి చెల్లుబాటు అయ్యే వీలునామాను రూపొందించి తన కుమార్తెను ఆస్తిని వారసత్వంగా పొందకుండా స్పష్టంగా మినహాయిస్తే ఆమెకు వాటా లభించదు. చట్టం వీలునామాకు ప్రాధాన్యత ఇస్తుంది. అయితే బలవంతం లేదా మోసంతో వీలునామాను రూపొందిస్తే ఆమె దానిని చట్టపరంగా సవాలు చేయవచ్చు. ట్రస్ట్‌కు ఆస్తి బదిలీ ఆస్తిని ట్రస్ట్‌కు బదిలీ చేసినా లేదా చట్టబద్ధంగా వేరొకరికి బదిలీ చేసినా కుమార్తెలకు దానిని వారసత్వంగా పొందే హక్కు ఉండదు. ట్రస్ట్‌లో ఉన్న ఆస్తులు చట్టం ప్రకారం రకిస్తారు.

# మలబద్ధకం సమస్యతో సతమతమవుతున్నారా..
# అయితే ఈ పండు మీకు చక్కటి పరిష్కారం..!



జీవితాంతం అనారోగ్య సమస్యలు లేకుండా ఎవ్వరూ ఉండరు. ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఏదో ఒక సమయంలో అనారోగ్య సమస్యల బారిన పడుతుంటారు. అయితే, అన్ని అనారోగ్య సమస్యలకు ఔషధాలు అక్కర్లేదు. కొన్ని సమస్యలకు చిన్నచిన్న చిట్కాలే చక్కటి పరిష్కారం చూపిస్తాయి. సమస్యను బట్టి వంటింటి పదార్థాలు, పండ్లు, కూరగాయలు పరిష్కారానికి తోడ్పడుతాయి. ఔషధం అక్కర్లేని అనారోగ్య సమస్యల్లో మలబద్ధకం కూడా ఒకటి.

ఈ సమస్యకు అరటిపండు మంచి ఔషధంగా పనిచేస్తుంది. అరటిపండులో కార్బోహైడ్రేట్స్, ప్రొటీన్స్ పుష్కలంగా ఉంటాయి. ఈ పండు సులభంగా జీర్ణం కూడా అవుతుంది. అందుకే డాక్టర్లు రోజూ ఒక అరటిపండు తినాలని సూచిస్తుంటారు. ఈ పండుతో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..

**ఇవీ ప్రయోజనాలు..**

అరటిపండులో పొటాషియం ఎక్కువ మోతాదులో ఉంటుంది. కాబట్టి ఎముకలు, దంతాలకు చాలా మంచిది. శరీర కండరాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఈ పండులో ఉండే పోషకాలు ఆస్తమా, అధిక రక్తపోటు, క్యాన్సర్ నివారణలో కూడా తోడ్పడుతాయి. కిడ్నీల ఆరోగ్యానికి కూడా అరటిపండు దివ్యౌషధంగా పనిచేస్తుంది. వారానికి రెండు లేదా మూడు అరటిపండ్లు తినడంవల్ల కిడ్నీ సంబంధిత జబ్బుల బారినపడే ముప్పు నుంచి తప్పించుకోవచ్చు. అరటిపండులో పీచుపదార్థం ఎక్కువగా ఉంటుంది. అందుకే మలబద్ధకానికి ఇది మంచి మందు. ఈ పండులో కొవ్వులు తక్కువ మోతాదులో ఉంటాయి. కాబట్టి బరువు తగ్గాలనుకునే వారికి మంచిది. ఇందులో ఉండే పిండిపదార్థం కడుపు నిండిన భావన కలిగించి, ఆకలిని తగ్గిస్తుంది. అంతేగాక అరటి పండు పేగులను ఉత్తేజపరుస్తుంది. దీనివల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. అరటి పండులో ఉండే 'బాన్‌లెక్' అనే రసాయనానికి ఎయిడ్స్ వైరస్‌పై పోరాడే శక్తి ఉందని ఓ రిసెర్చ్‌లో తేలింది. ప్రస్తుతం ఈ వైరస్ నిరోధానికి వాడుతున్న 'టీ20, మారావిరాక్' మందులతో సమానంగా ఈ రసాయనం పనిచేస్తుంది. లెక్టిన్ రసాయనం వైరస్‌ను శరీరంలో ప్రవేశించకుండా అడ్డుకుని ఇన్‌ఫెక్షన్‌ను నిరోధిస్తుంది. అదేవిధంగా అరటి పండులో ఉండే ట్రిప్టోఫాన్ అనే అమైనో యాసిడ్ శరీరంలో ప్రవేశించగానే సెరటోనిన్‌గా మారుతుంది. తద్వారా ఒత్తిడి తగ్గుతుంది. మానసిక ప్రశాంతతను కలుగజేస్తుంది. రాత్రిపూట పాలతో కలిపి అరటిపండు తీసుకుంటే నిద్ర బాగా పడుతుంది.




# ఈ చిన్న ట్రిక్స్ సహాయంతో డీప్ ఫేక్స్‌ను ఈజీగా గుర్తించవచ్చు

సమాచార ప్రవంతిగా, కాలక్షేపానికి వేదికగా, సృజనాత్మకతకు భూమికగా వెలుగొందుతున్న సామాజిక మాధ్యమాల్లో పొంచి ఉన్న ప్రమాదాలెన్నో! హ్యాకింగ్, ట్రోలింగ్, ఇన్‌ఫ్లూయెన్స్ ఇలా రకరకాల జాడ్యాలు సోషల్ మీడియాను పట్టిపీడిస్తున్నాయి. డీప్‌ఫేక్స్ కూడా ఈ కోవకే చెందుతుంది. కృత్రిమ మేధను ఉపయోగించి నమ్మేలా చేస్తారు. అందినంత దోచుకొని నట్టేట ముంచుతారు. కొన్నిసార్లు మన అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకొని ఆన్‌లైన్‌లో అభాసుపాలు చేసే ప్రమాదమూ ఉంది. డీప్‌ఫేక్స్ ఎలా టార్గెట్ చేస్తాయి? వాటిని ఎలా ఎదుర్కోవాలో తెలుసుకుందాం.. ఆఫీస్ పనిలో బిజీగా ఉన్నాడు తనీశ్. అమెరికాలో ఉన్న బాస్ ఏదో అర్జెంట్ అసైన్‌మెంట్ ఇచ్చాడు. గంటలోగా అది పూర్తి చేయాలి. ట్రబుల్‌షూట్ చేస్తున్నాడు. ఇంతలో బాస్ నుంచి మెయిల్! కంగారుగానే ఓపెన్ చేశాడు. 'మై కార్డ్స్ బ్లాక్డ్.. నీడ్ 2 లాక్స్ మనీ ఎమెర్జెన్సీ. ట్రాన్స్‌ఫర్ టు దిస్ నంబర్' అని సందేశం. చూస్తే బాస్ మెయిల్ ఐడీతోనే వచ్చింది. పైగా కంపెనీ అఫీషియల్ డొమైనే ఉంది! అమెరికాలో బాస్ ఎంత అవసరంలో ఉన్నాడో అని.. మెయిల్‌లో సూచించిన నంబర్‌కు డబ్బులు పంపాడు తనీశ్. కాసేపటికి బాస్ ఇచ్చిన టాస్క్ కూడా పూర్తిచేశాడు. 'గుడ్ జాబ్' అని బాస్ నుంచి సందేశం. పొంగిపోయాడు తనీశ్. వారం గడిచింది. అమెరికా నుంచి బాస్ వచ్చాడు. టూర్ సక్సెస్ అయిందని ఆఫీస్ స్టాఫ్‌కు పార్టీ ఇచ్చాడు. తనీశ్ పనితనాన్ని మెచ్చుకున్నాడు. మంచి అప్రైజల్ కూడా ఇచ్చాడు. 'అన్నీ బాగానే ఉన్నాయి కానీ, ఆ రెండు లక్షల ముచ్చట ఎత్తదేంటి?' అని లోలోపల సతమతమవుతున్నాడు తనీశ్. ఒక వారం గడిచాక.. పర్సనల్‌గా వెళ్లి 'సర్, యూఎస్ టూర్‌లో ఇబ్బందిపడ్డట్టున్నరు. మీరు అడిగిన సమయానికి నా దగ్గర డబ్బు ఉండటం, మీకు పంపడం సంతోషంగా ఉంది' అన్నాడు. బాస్ ముఖం వివర్ణమైంది. 'ఏ డబ్బులు' అన్నాడు బాస్. తనీశ్ షాక్ అయ్యాడు. అంతలోనే తేరుకొని 'అదేసార్, మీరు మెయిల్ పంపారు కదా! క్రెడిట్ కార్డ్స్ నాట్ వర్కింగ్.. రెండు లక్షలు పంపమ'ని మెయిల్ చేశారుగా. బాస్ ముఖం ఎర్రబడింది. 'నేను మెయిల్ చేయడమేంటి..? ఏం మాట్లాడుతున్నవ్' అని నిలదీసినంత పనిచేశాడు. మెయిల్ చూపించాడు తనీష్. అది పంపింది తను కాదని బాస్ తేల్చిచెప్పాడు. పోలీసులు ఆరాతీస్తే అది డీప్‌ఫేక్స్ మాయ అని తేలింది. లబోదిబోమనడం తనీశ్ వంతైంది.

**బుట్టలో పడొద్దు**

ఒక్క తనీశ్ మాత్రమే కాదు.. ఇలాంటి డీప్‌ఫేక్స్ బాధితులు వేలల్లో ఉంటున్నారు. సోషల్ ఇంజినీరింగ్ నేరాల్లో దీని హవా నడుస్తున్నది. వాట్సాప్‌లో, ఫేస్ బుక్‌లో, ఇన్‌స్టాలో ఈ బెడద ఇటీవల పెరిగింది. ఫేస్‌బుక్ హ్యాక్ చేయడం, సదరు అకౌంట్‌లో ఉన్న ఫ్రెండ్స్‌కు డబ్బులు కావాలని సందేశాలు పంపి బురిడీ కొట్టిస్తున్నారు సైబర్ నేరగాళ్లు. సీఈవో పేరుతో కంపెనీ ఉద్యోగులకు, ప్రభుత్వ ఉన్నతాధికారుల పేరుతో రాజకీయ నాయకులు, కిందిస్థాయి ఉద్యోగుల దగ్గర దోచుకుంటున్నారు. అనుమానం రాకుండా అచ్చుగుద్దినట్టు వాళ్ల గళంతోనే వాయిస్ మెసేజ్‌లు కూడా పంపుతుండటం గమనార్హం. ఫేస్ మార్ఫింగ్‌తో అచ్చు వాళ్లలాగే కనిపిస్తూ కనికట్టు చేస్తున్నారు. పెద్దవారిగా పరిచయం చేసుకొని వ్యక్తిగత సమాచారాన్ని లూటీ చేసి, తర్వాత బ్లాక్‌మెయిల్‌కు పాల్పడుతున్నారు. కొన్ని సందర్భాల్లో తనకు కావాల్సినవాళ్ల పరిస్థితి దయనీయంగా ఉందని, ఆర్థికంగా చేయూత ఇవ్వాలంటూ కోరుతున్నారు. సంఘంలో పలుకుబడి ఉన్న వ్యక్తుల రూపంతో ఫేక్ వీడియో గానీ, ఆడియో గానీ రూపొందించి స్వార్థ ప్రయోజనాలకు వాడుతున్నారు. ఇవి నిజమని గుడ్డిగా నమ్మితే.. ఆర్థికంగా నష్టపోవాల్సి రావచ్చు. ఒక్కోసారి మానసికంగా కుంగిపోయే ప్రమాదమూ ఉంది.

# నిమ్మకాయతో ఆరోగ్యానికి ఆరోగ్యం, అందానికి అందం.. ఎలాగో తెలుసా..?

నిమ్మకాయ.. ఇది సిట్రస్ జాతికి చెందిన ఒక రకం కాయ..! ఈ నిమ్మకాయ ఆరోగ్యానికి ఔషధంగా, అందాన్ని ఇనుమడింపజేసే ఆయుధంగా పనిచేస్తుంది. అంతేగాక నిమ్మకాయతో ఇంకా ఎన్నో రకాల ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. ఎండా కాలంలో ఒంట్లో వేడిని తగ్గించడానికి, అలసిపోయిన దేహానికి తక్షణమే హుషారు తెప్పించడానికి నిమ్మ తోడ్పడుతుంది. రుచికరమైన పులిహోర చేసుకోవడానికి, కమ్మటి తొక్కు పెట్టుకోవడానికి కూడా నిమ్మకాయలు ఉపయోగపడుతాయి. ఇలా చెప్పుకుంటూపోతే నిమ్మతో లెక్కలేనన్ని ప్రయోజనాలున్నాయి. మరి అవేంటో చూద్దామా..!

**నిమ్మకాయతో లాభాలు..**

నిమ్మకాయలు సీజనల్ రోగాలు ధరిచేరకుండా శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచుతాయి. తరచూ నిమ్మరసం (Lemon juice) తాగడం ద్వారా ఇమ్యూనిటీ పవర్‌ను పెంచుకోవచ్చు. నిమ్మరసం యాంటీసెప్టిక్‌గా పనిచేస్తుంది. నిమ్మలో కావాల్సినంత సి విటమిన్ లభిస్తుంది. తరచూ నిమ్మరసం తీసుకునే వారిలో వయసు పెరుగుతున్నా చర్మం అంత త్వరగా ముడుతలు పడదు. దీంతో వృద్ధాప్య చాయలు త్వరగా దరిచేరవు. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం కొంచెం గోరువెచ్చని నీళ్లలో నిమ్మరసం కలుపుకుని తాగితే మానసిక ఒత్తిడి తగ్గి, నూతన ఉత్సాహం వస్తుంది. పంటినొప్పిని తగ్గించడంలో కూడా నిమ్మరసం తోడ్పడుతుంది. నిమ్మలోని సిట్రిక్ యాసిడ్ పంటిలోని కణజాలాన్ని మొద్దుబారేలా చేస్తుంది. అదేవిధంగా చిగుళ్లలోంచి రక్తం వచ్చేవారు తరచూ నిమ్మరసం తీసుకోవడంవల్ల ప్రయోజనం ఉంటుంది. కాలేయంలో పేరుకున్న విష పదార్థాలను తొలగించి, శుద్ధి చేయడంలో కూడా నిమ్మరసం మంచి ఉపకారిగా పనిచేస్తుంది. వేసవిలో నిమ్మరసం తాగితే అలసట నుంచి త్వరగా ఉపశమనం లభిస్తుంది. స్థూలకాయం ఉన్నవారు ప్రతిరోజు ఉదయం గోరువెచ్చని నీళ్లలో నిమ్మరసం కలుపుకుని తాగితే ప్రయోజనం ఉంటుంది. అంతేగాక నిమ్మలోని సిట్రిక్ యాసిడ్ కిడ్నీల్లో ఏర్పడే రాళ్లను కరిగించడంలో తోడ్పడుతుంది.



# వైట్ షుగర్ కంటే బ్రౌన్ షుగర్ బెటర్.. ఎందుకో తెలుసా..?

బీపీ, షుగర్, థైరాయిడ్, గ్యాస్ ట్రబుల్, ఆస్తమా లాంటి అనారోగ్యాల బారిన పడకుండా ఉండాలన్నా, ఇప్పటికే అలాంటి అనారోగ్యాలు ఉన్నవాళ్లు వాటిని అదుపులో పెట్టుకోవాలన్నా బ్రౌన్ కలర్ రైస్, బ్రౌన్ కలర్ బ్రెడ్ లాంటివి ఎక్కువగా తీసుకోవాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. తాజాగా బ్రౌన్ కలర్ షుగర్ (%దీతీశీషఅ జశీశ్రీశీబతీ ాబస్త్రుఖతీ%)ను కూడా వైద్య నిపుణులు రిఫర్ చేస్తున్నారు. బ్రౌన్ రంగు చక్కెరతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని చెబుతున్నారు. మరి బ్రౌన్ కలర్ షుగర్‌లో ఉన్న గొప్పతనం ఏమిటో..? బ్రౌన్ షుగర్‌ను వినియోగించడంవల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం..!



**బ్రౌన్ షుగర్‌ను ఎలా సేకరిస్తారు..?**

వైట్ షుగర్ కంటే బ్రౌన్ రంగు షుగర్ (%దీతీశీషఅ ంబస్త్రుఖతీ)%?లో పోషకాలు ఎక్కువగా ఉంటాయి. అంతేగాక వైట్ షుగర్ ఎక్కువగా తీసుకోవడంవల్ల కేలరీలు పెరుగుతాయి. దానివల్ల బరువు కూడా పెరిగే ప్రమాదం ఉంది. కానీ, బ్రౌన్ షుగర్‌ను చెరుకు నుంచి కాకుండా నేరుగా బెల్లం నుంచి సేకరిస్తారు. అందుకే ఇది ఆరోగ్యానికి చాలా మంచిది. బ్రౌన్ షుగర్‌లో పొటాషియం, జింక్, రాగి, భాస్వరం, విటమిన్ బి-6 వంటి పోషకాలు ఉంటాయి. ఈ పోషకాలు ఆరోగ్యానికి మంచివి.

**బ్రౌన్ షుగర్‌తో ప్రయోజనాలు..**

బ్రౌన్ షుగర్ తీసుకోవడంవల్ల జీర్ణ సమస్యలు తొలగిపోతాయి. దాంతో మలబద్ధకం సమస్య కూడా తీరుతుంది. ఒక గ్లాసు గోరువెచ్చని నీటిలో అల్లం ముక్క, ఒక టీస్పూన్ బ్రౌన్ షుగర్ కలిపి తీసుకోవాలి. అదేవిధంగా కాళ్లు, చేతుల్లో తిమ్మిర్లను తగ్గించడానికి బ్రౌన్ షుగర్ సహాయపడుతుంది. ఇందులో పొటాషియం పుష్కలంగా ఉంటుంది కాబట్టి తిమ్మిర్లతోపాటు నొప్పిని తగ్గిస్తుంది. బ్రౌన్ షుగర్‌లో కేలరీలు తక్కువగా ఉండటంవల్ల బరువు తగ్గడానికి కూడా తోడ్పడుతుంది. అలాగే జీవక్రియలను మెరుగుపరుస్తుంది.అదేవిధంగా బ్రౌన్ షుగర్‌లో విటమిన్ బి6, నియాసిన్, పాంతోతెనిక్ ఆమ్లం, ఇతర ఖనిజాలు కూడా పుష్కలంగా ఉంటాయి. ఇవి చర్మం కోసం యాంటీ ఏజింగ్ కాంపోనెంట్?గా పనిచేస్తాయి. అలాగే చర్మంపై మృత కణాలను తొలగించే స్క్రబ్?గా పనిచేస్తాయి. బ్రౌన్ షుగర్ యాంటీ అలర్జీ లక్షణాలను కూడా కలిగి ఉంటుంది. అందుకే ఇది ఉబ్బసం రోగులకు చికిత్సలో సాయపడుతుంది.బ్రౌన్ షుగర్ బ్యాక్టీరియా, ఇన్‌ఫెక్షన్‌లతో పోరాడటానికి తోడ్పడే యాంటీ ఇన్‌ఫ్లామేటరీ, యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలను కలిగి ఉంటుంది.

# ఆరుతడి.. సిరుల దిగుబడి

**జొన్న, మక్కజొన్నకు దక్కుతున్న మద్దతు ధర**

**వరికన్నా ఆరుతడి పంటలే మేలంటున్న రైతులు**

**ఆశాజనకంగా దిగుబడులు**

**పంటల సాగులో ఆదర్శంగా నిలుస్తున్న ధర్పల్లి రైతులు**

**జొన్నకు రూ.5 వేలపైనే మద్దతు ధర**

ధర్పల్లి, ఏప్రిల్ 4 : యాసంగిలో ఆరుతడి పంటలు పండించిన రైతులకు సిరుల వర్షం కురుస్తున్నది. అన్నదాతలు తక్కువ సమయంలోనే ఎక్కువ లాభాలను ఆర్జిస్తున్నారు. వర్షాలు సమృద్ధిగా కురవడం.. చెరువులు, కుంటలు, కాలువల్లో పుష్కలంగా నీరుండడంతో యాసంగిలో నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా గత సీజన్ కన్నా 43 వేల ఎకరాల్లో పంటలు అధికంగా సాగయ్యాయి. ఇందులో ఆరుతడి పంటలైన మక్కజొన జొన్న, శనగ పంటల సాగు విస్తీర్ణం గత ఏడాదితో పోలిస్తే భారీగానే పెరిగింది. ప్రభుత్వం రైతులను ప్రతి వానకాలం, యాసంగి సీజన్లలో మొత్తానికి మొత్తం వరి పంటనే వేయకుండా ఇతరత్రా వాణిజ్య, ఆరుతడి పంటలు వేసుకోవాలని వ్యవసాయాధికారుల ద్వారా అవగాహన కల్పిస్తున్నది. అయితే కొంతమంది రైతులు వ్యవసాయాధికారుల సూచనలను పట్టించుకోకపోగా కొందరు రైతులు మాత్రం ఇతర పంటలు వేసి లాభాలను ఆర్జించారు. దీంట్లో భాగంగానే ఈ సంవత్సరం యాసంగి పంటలో జొన్న, మక్కజొన్న వేసిన రైతులు వరి పంటకు మించి లాభాలు రావడంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

**జొన్నకు రూ.5వేల మద్దతు ధర**

ధర్పల్లి మండలంలోని మైలారం, సల్లగరిగె గ్రామాల్లోని రైతులు సుమారు 200 ఎకరాల మేర జొన్న పంట వేశారు. రైతులు ప్రధానంగా జొన్న విత్తనాలు అందించిన కంపెనీతోనే బైబ్యాక్ ఒప్పందం చేసుకున్నారు. దిగుబడి సైతం ఎకరాకు సుమారు 30 క్వింటాళ్లకు రావడంతో అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మద్దతు ధర సైతం క్వింటా లుకు రూ.5వేలకు పైనే మద్దతు ధర చెల్లించి విత్తన కంపెనీలు కొనుగోలు చేస్తున్నాయి. ఈ లెక్కన వరి పంటతో పోలిస్తే ఎంతో మేలని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**మక్కజొన్నకు రూ.2,200 మద్దతు ధర**

ఈ యాసంగి పంటలో వరికి బదులు మక్కజొన్న పంటలు వేసిన రైతులు సైతం అధిక లాభాలను ఆర్జించారు. మండలంలో సుమారు 350 ఎకరాల మేర మక్కజొన్న పంటను వేయగా ప్రభుత్వం ప్రకటించిన రూ.1960ల మద్దతు ధర కన్నా ఎక్కువగానే వెచ్చించి ప్రైవేట్ వ్యాపారులు కొనుగోలు చేశారు. ఎకరానికి 35 నుంచి 40 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. మక్కజొన్నకు మొదట రూ.2,100 నుంచి రూ.2,200 వరకు కూడా క్వింటాలుకు మద్దతు ధరను చెల్లించి వ్యాపారులు కొనుగోలు చేశారు. దీంతో వరికి బదులు మక్కజొన్న పంట



వేసినందుకు దిగుబడి బాగా వచ్చి మద్దతు ధర సైతం బాగా రావడంతో ఖర్చులు పోను నాలుగు రాళ్లు మిగిలాయని రైతులు ఆనందం వ్యక్తం చేశారు.

**ఆదర్శంగా నిలుస్తున్న ధర్పల్లి రైతులు**

ప్రభుత్వ సూచనలను పాటిస్తూ ఈ యాసంగిలో ధర్పల్లి మండలంలో 350 ఎకరాల్లో మక్కజొన్న, 200 ఎకరాల్లో జొన్న పంటను రైతులు సాగు చేశారు. అయితే పంట దిగుబడి సైతం బాగా వచ్చి పంటకు ఆశించిన దాని కన్నా ఎక్కువగానే మార్కెట్‌లో మద్దతు ధర లభించడంతో రైతులకు అధిక లాభాలు వచ్చి ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మొత్తంగా రైతులు వరి పంటపైనే ఆధారపడకుండా ఆరుతడి, వాణిజ్య పంటలు వేసి అధిక లాభాలు గడించవచ్చని మక్కజొన్న, జొన్న వేసిన రైతులు నిరూపించారు.